# శుభోదయం!

WWW.SUBHODAYAMDAILY.COM

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 02, సంచిక : 131, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) గురువారం -24 - జూలై - 2025


## ట్రంప్ వ్యాఖ్యలపై మరోసారి కేంద్రానికి రాహుల్ గాంధీ ప్రశ్న



- ట్రంప్ కాల్పుల విరమణ చేయించారని కేంద్రం చెబుతుందా? అని వ్యాఖ్య
- కేంద్ర ప్రభుత్వం అలా చెప్పదు.. కానీ అదే నిజమన్న రాహుల్ గాంధీ
- కాల్పుల విరమణ చేయించినట్లు 25 సార్లు ట్రంప్ చెప్పారని వ్యాఖ్య

ఢిల్లీ: భారత్ - పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణకు తానే ఒప్పించానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటివరకు పాతికసార్లు చెప్పారని, దీనిపై కేంద్ర ప్రభుత్వం వివరణ ఇవ్వాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. పార్లమెంటు ప్రాంగణంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, కేవలం కాల్పుల విరమణ మాత్రమే కాదని, చర్చించాల్సిన అంశాలు చాలా ఉన్నాయని అన్నారు. "కేంద్రం ఏమని చెబుతుంది? ట్రంప్ కాల్పుల విరమణ చేయించారని చెబుతుందా? కానీ అలా చెప్పలేరు. అయితే అదే నిజం. ఇది కేవలం మిగతా..2లో



2లో

## కీలక పరిణామం... రాష్ట్రపతిని కలిసిన రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్

- రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసిన రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్
- ఫోటోను ఎక్స్‌లో పోస్టు చేసిన రాష్ట్రపతి భవన్

# ఉప రాష్ట్రపతి రేసులో ఆ నలుగురు!

## ఉపరాష్ట్రపతి ఎవరు....? రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ

- పార్లమెంట్ వర్షాకాల సమావేశాల వేళ ఉప రాష్ట్రపతి ధన్‌ఖడ్ రాజీనామా
- తదుపరి ఉప రాష్ట్రపతిపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ
- ఉప రాష్ట్రపతి రేసులో నితీశ్, శశిధరూర్, ఇద్దరు లెఫ్టినెంట్ గవర్నర్‌లు



హైదరాబాద్: పార్లమెంట్ వర్షాకాల సమావేశాల వేళ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ తన పదవికి హఠాత్తుగా రాజీనామా చేయడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఆయన రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించడంతో తదుపరి ఉపరాష్ట్రపతి ఎవరు అనే దానిపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. మిగతా..2లో

ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ అనూహ్యంగా రాజీనామా చేయడం తీవ్ర చర్చకు దారి తీసింది. ధన్‌ఖడ్ రాజీనామా నేపథ్యంలో ఇప్పుడు తదుపరి ఉప రాష్ట్రపతి ఎవరు అనే కొత్త చర్చ రాజకీయ వర్గాల్లో మొదలైంది. ఎవరిని ఎంపిక చేస్తారన్న ఉత్కంఠ నెలకొంది. ఈ క్రమంలోనే పలువురి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. వీరిలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, మనోజ్ సిన్హా, వీకే సక్సేనా, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివన్ష్ నారాయణ్ సింగ్ పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నట్లు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఇదే సమయంలో కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ పేరు కూడా తెరపైకి వచ్చినట్టు వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఆయనను బీజేపీలోకి తీసుకుని ఉపరాష్ట్రపతి పదవి ఇస్తారనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

## తెలంగాణలో మూడు రోజులు భారీ వర్షాలు.. ఆరు జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్



2లో

- బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ద్రోణి
- నేటికి అల్పపీడనంగా మారే అవకాశం ఉందన్న వాతావరణ కేంద్రం
- ఉపరితల ద్రోణి ప్రభావంతో తెలంగాణలో మరో మూడురోజులు విస్తారంగా వర్షాలు



2లో

## తాలిపేరు ప్రాజెక్టుకు భారీగా వరద..

15 గేట్లు ఎత్తి నీటి విడుదల

ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వచ్చి చేరింది




2లో

## ఉపరాష్ట్రపతి ఎన్నికలకు కసరత్తు మొదలుపెట్టిన ఎన్నికల సంఘం

ధన్‌కడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఉపరాష్ట్రపతి పదవి కోసం త్వరలో ఎన్నికలు

రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను నియమించడంలో ఈసీ బిజీ

రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం ఈసీ ఎన్నికల నిర్వాహణ

## భారత్-పాక్ ఘర్షణలో ఐదు యుద్ధ విమానాలు ధ్వంసం.. మళ్లీ చెప్పిన ట్రంప్

కూలిపోయిన విమానాలు ఏ దేశానివో వెల్లడించని ట్రంప్



భారత్‌కు చెందిన ఆరు విమానాలు కూల్చేశామన్న పాకిస్థాన్

కొన్ని విమానాలను కోల్పోయినమాట నిజమేనన్న సీడీఎస్ అనిల్ చౌహాన్

# దుబాయ్‌ని చూస్తుంటే నాకు అసూయ వేస్తుంది

## మొట్ట మొదటి హైడ్రోజన్ వ్యాలీ ఏపీనే..






విజయవాడ: ఎడారి నుంచి స్వర్గాన్ని సృష్టించిన దేశం దుబాయ్.. ఆ దేశాన్ని చూస్తుంటే తనకు అసూయ వేస్తుందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. విజయవాడలో నిర్వహించిన ఇన్వెస్టోపియా గ్లోబల్ ఏపీ సదస్సుకు సీఎం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "దుబాయ్‌లో ఎడారి ప్రాంతాలు, బీచ్‌లు పర్యాటకులకు ఆహ్లాదకర అనుభూతిని కలిగిస్తాయి. యూఏఈ అభివృద్ధిలో భారత్ భాగస్వామ్యం ఉండటం సంతోషకరం. సంక్షోభాలను అవకాశాలుగా మలచుకుంటేనే అభివృద్ధి సాధ్యం. నూతనంగా ఆలోచించడం వల్లే కొత్త ఆవిష్కరణలు పుట్టుకొస్తున్నాయి. యూఏఈతో భారత్‌కు మంచి సంబంధాలు ఉన్నాయి. అక్కడి జనాభాలో 40శాతం మంది భారతీయులే. 1991లో ఆర్థిక సంస్కరణలు, 1995లో టెక్నాలజీ రివల్యూషన్‌తో పరిస్థితి మారింది. ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలో భారత్‌కు అపార అవకాశాలు వచ్చాయి. వికసిత్ భారత్ ద్వారా 2047 నాటికి ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుంది. ఉమ్మడి ఏపీలో విజన్ 2020 రూపొందించి రాష్ట్రాభివృద్ధి మెరుగుపరిచాం. రాష్ట్రంలో 2026 జనవరి నాటికి క్వాంటం కంప్యూటింగ్ వ్యాలీ ఏర్పాటు చేస్తాం. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 575 సేవలు అందిస్తున్నాం. ఏ పని కావాలన్నా ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఉండదు. ఆగస్టు 15 నాటికి అన్ని సేవలు ఆన్‌లైన్‌లోనే అందుబాటులోకి మిగతా..2లో

భవిష్యత్ అంతా గ్రీన్ ఎనర్జీదే

"దుబాయ్‌లో ఎడారి ప్రాంతాలు, బీచ్‌లు పర్యాటకులకు ఆహ్లాదకర అనుభూతిని కలిగిస్తాయి

నూతనంగా ఆలోచించడం వల్లే కొత్త ఆవిష్కరణలు పుట్టుకొస్తున్నాయి

"కొత్తగా పీ4 విధానం తీసుకొస్తున్నాం..

## భారత్ కీలక నిర్ణయం...

### చైనా పౌరులకు మళ్లీ పర్యాటక వీసాలు జారీ



2020లో గాల్వన్ లోయ వద్ద భారత్-చైనా బలగాల ఘర్షణలు

చైనా టూరిస్టులకు వీసాలు నిలిపివేసిన భారత్

ఇటీవల కాలంలో సత్ఫలితాలు



## చంద్రబాబు విజన్ నచ్చింది... అందుకే ఆరు నెలల్లోనే వచ్చాం

### యూఏఈ ఆర్థికమంత్రి అబ్దుల్లా బిన్

- ఏపీ సీఎం చంద్రబాబుతో గత రాత్రి యూఏఈ ఆర్థికమంత్రి అబ్దుల్లా బిన్ భేటీ
- ఏపీలో పెట్టుబడులపై విస్తృత చర్చ
- నేడు విజయవాడలో ఇన్వెస్టోపియా గ్లోబల్ కార్యక్రమం
- హాజరైన అబ్దుల్లా బిన్
- దావోస్ లో చంద్రబాబుతో కేవలం 5 నిమిషాలే మాట్లాడానన్న యూఏఈ మంత్రి మిగతా..2లో



2లో

## మా దేశంలో పర్యటించండి

### నారా లోకేశ్ ను ఆహ్వానించిన యూఏఈ ఆర్థికమంత్రి అబ్దుల్లా బిన్

విజయవాడలో ఇన్వెస్టోపియా గ్లోబల్ సదస్సు



2లో

## పేదరికం లేని సమాజమే కోసమే పీ4 విధానం... పోస్టర్ విడుదల చేసిన మంత్రి నాదెండ్ల

ఏపీలో పేదరిక నిర్మూలనకు పీ4 కార్యక్రమం

మంత్రి నాదెండ్ల అధ్యక్షతన తెనాలి విజన్ యాక్షన్ ప్లాన్ సమావేశం

# మా దేశంలో పర్యటించండి



అమరావతి: డేటా విప్లవం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో వస్తున్న అవకాశాలను అందిపుచ్చుకోవడంలో ఆంధ్రప్రదేశ్ ముందువరుసలో నిలుస్తుందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. విజయవాడలోని నోవాటెల్ హోటల్‌లో ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు ఆధ్వర్యంలో జరిగిన ఇన్వెస్టోపియా గ్లోబల్ - ఆంధ్రప్రదేశ్ సదస్సులో ఆయన పాల్గొని, ఏఐ మరియు డేటా సెంటర్లపై జరిగిన చర్చలో మాట్లాడారు. మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, ఏఐ సాంకేతికత అభివృద్ధిలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఈ)ని ఆదర్శంగా తీసుకుంటున్నామని, ప్రపంచంలోనే తొలిసారి ఏఐ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసిన దేశం యుఎఈ అని లోకేశ్ గుర్తు చేశారు. యుఏఈ సహకారంతో డిజిటల్ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సదస్సులో యుఏఈ ఆర్థిక మంత్రి అబ్దుల్ బిన్ తక్ ఆల్ మరితో మంత్రి లోకేశ్ సమావేశమై, రెన్యూవబుల్ ఎనర్జీ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, డిజిటల్ గవర్నెన్స్, ఏఐ ఫస్ట్ యూనివర్సిటీ, జీనోమ్ సీక్వెన్సింగ్, క్వాంటమ్ వ్యాలీ, లాజిస్టిక్స్ రంగాల్లో పెట్టుబడులపై చర్చించారు. ఈ రంగాల్లో సహకారం అందించాలని యుఏఈని కోరగా, అబ్దుల్ బిన్ సానుకూలంగా స్పందిస్తూ లోకేశ్ ను యుఏఈ పర్యటనకు ఆహ్వానించారు. ఈ సదస్సులో లోకేశ్ క్వాంటమ్ కంప్యూటింగ్ అంశంపైనా మాట్లాడారు. దక్షిణాసియాలోనే మొట్టమొదటి 152 బిట్ క్వాంటమ్ కంప్యూటర్‌ను రాష్ట్ర రాజధాని అమరావతిలో జనవరి 2026లో ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ క్వాంటమ్ కంప్యూటర్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను సమూలంగా మార్చబోతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. విశాఖపట్నంను డేటా సిటీగా అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేస్తున్నామని, అంతర్జాతీయ సంస్థలు విశాఖలో డేటా సెంటర్లను ఏర్పాటు చేసేందుకు ముందుకు వస్తున్నాయని వెల్లడించారు. విద్యారంగంలో సమూల మార్పులపై దృష్టి సారిస్తున్నామని, ఏఐ మరియు క్వాంటమ్ కంప్యూటింగ్‌ను కరిక్యులంలో చేర్చి, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్ విద్యలో నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెడుతున్నట్లు లోకేష్ తెలిపారు. రోజువారీ పరిపాలనలో ఏఐని వినియోగించి, ప్రజలకు సులభతరమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. 'మనమిత్ర' పేరుతో వాట్సాప్ గవర్నెన్స్‌ను ప్రవేశపెట్టి, 600 రకాల పౌర సేవలను వేగవంతంగా అందిస్తున్నామని, ఇందుకోసం వివిధ శాఖలను అనుసంధానిస్తూ భారీ డేటా లేక్‌ను సిద్ధం చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జి42 ఇండియా సీఈఓ మను జైన్, ప్రైమస్ పార్టనర్స్ వైస్ ప్రెసిడెంట్ రక్ష శ్రద్ధ వ్యాఖ్యాతగా పాల్గొన్నారు. ఏఐ, డేటా సెంటర్లు, స్మార్ట్ గవర్నెన్స్ ద్వారా ఆర్థిక వృద్ధిని సాధించే మార్గాలను అన్వేషిస్తామని మంత్రి లోకేష్ పునరుద్ఘాటించారు.

## భారత్ కీలక నిర్ణయం...
## చైనా పౌరులకు మళ్లీ పర్యాటక వీసాలు జారీ



ఢిల్లీ: గాల్వన్ వద్ద 2020లో జరిగిన సరిహద్దు ఘర్షణల తర్వాత చైనా పౌరులకు పర్యాటక వీసాలను భారత్ నిలిపివేయడం తెలిసిందే. అయితే, గత కొంతకాలంగా చైనా వైఖరిలో మార్పు వచ్చింది. భారత్-చైనా మధ్య పలు చర్చలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. ఈ నేపథ్యంలో, కీలక పరిణామం చోటుచేసుకుంది. చైనా పర్యాటకులకు తిరిగి వీసాలు మంజూరు చేయాలని భారత్ నిర్ణయించింది. ఈ నిర్ణయం జూలై 24 నుంచి అమలులోకి వస్తుందని చైనాలోని భారత రాయబార కార్యాలయం ప్రకటించింది. సరిహద్దు వివాదాలు, వాణిజ్య ఉద్రిక్తతల కారణంగా దెబ్బతిన్న సంబంధాలను మెరుగుపరచడం దీని లక్ష్యం. గాల్వాన్ ఘర్షణల తర్వాత భారత్ చైనా పెట్టుబడులు, యాప్‌లపై ఆంక్షలు విధించిన నేపథ్యంలో ఏర్పడిన దౌత్యపరమైన స్తంభన తర్వాత ఈ నిర్ణయం వెలువడింది. 2022లో భారతీయ విద్యార్థులకు, వ్యాపార యాత్రికులకు చైనా వీసాలను తిరిగి ప్రారంభించినప్పటికీ, భారత్ మాత్రం చైనా పౌరులకు పర్యాటక వీసాల జారీని ఇప్పటివరకు నిలిపి ఉంచింది. తాజాగా, భారత్ తీసుకున్న ఈ నిర్ణయాన్ని చైనా స్వాగతించింది. చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మాట్లాడుతూ, నిరంతర చర్చలకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ప్రధాని మోదీ, అధ్యక్షుడు జిన్‌పింగ్ మధ్య జరిగిన ఉన్నత స్థాయి సమావేశాలతో దౌత్యపరమైన వాతావరణం మెరుగుపడుతున్న సంకేతాలు ఉన్నప్పటికీ... 3,800 కిలోమీటర్ల వివాదాస్పద సరిహద్దు సమస్య ఇంకా పరిష్కారం కాలేదు. ఇరుదేశాల సంబంధాలు పూర్తిస్థాయిలో సాధారణ స్థితికి రావాలంటే.... సైనిక ప్రతిష్టంభనను పరిష్కరించడం, వాణిజ్య ఆంక్షలను ఎత్తివేయడం అవసరమని భారత విదేశాంగ మంత్రి నొక్కి చెప్పారు.

## ఉప రాష్ట్రపతి రేసులో ఆ నలుగురు!

మొదటి పేజి తరువాయి



ఉపరాష్ట్రపతి ఎవరు అనే దానిపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. ఉపరాష్ట్రపతి పదవి రేసులో నలుగురి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ఇందులో ముఖ్యంగా బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ పేరు కూడా ఉంది. నితీశ్ కుమార్‌ను ఉపరాష్ట్రపతిగా ఎంపిక చేయడం కోసమే జగదీప్ ధన్‌ఖడ్‌తో రాజీనామా చేయించారనే వార్తలు వినిపిస్తున్నాయి. పలు ప్రతిపక్షాలు ఇదే విషయంపై ఆరోపణలు చేస్తున్నాయి. బీహార్‌లో సొంత పార్టీ నేతను సీఎం స్థానానికి ఎంపిక చేసి, నితీశ్ కుమార్ తనయుడికి ఉప ముఖ్యమంత్రి పదవి అప్పగించే ఆలోచనలో భాగంగా కేంద్రంలోని బీజేపీ జగదీప్ ధన్‌ఖడ్‌తో రాజీనామా చేయించిందని అంటున్నారు. అయితే తాను ఆరోగ్య కారణాల రీత్యా రాజీనామా చేస్తున్నట్లుగా జగదీప్ ధన్‌ఖడ్ ప్రకటించారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వానికి అనుకూలంగా వ్యాఖ్యలు చేస్తూ కాంగ్రెస్ పార్టీకి క్రమంగా దూరమవుతున్న సీనియర్ ఎంపీ శశిథరూర్ పేరు కూడా ఉపరాష్ట్రపతి రేసులో వినిపిస్తోంది. ఈయన త్వరలోనే కాంగ్రెస్‌కు గుడ్ బై చెప్పి కమలదళంలో చేరనున్నారనే ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే కేరళలో సొంత పార్టీ నేతలే ఆయనను పక్కన పెట్టినట్లు ప్రకటించడం జరిగింది. ఈ క్రమంలో ఆయనకు ఉపరాష్ట్రపతి పదవి ఇస్తారనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ ఇద్దరితో పాటు ఢిల్లీ, జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్లలో ఒకరికి అవకాశం ఇవ్వవచ్చని కూడా వార్తలు వస్తున్నాయి. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా గత మూడేళ్లుగా ఢిల్లీ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆప్ అధికారంలో ఉన్న సమయంలో అనేక విషయాల్లో నాటి ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌తో విభేదించి తరచూ వార్తల్లో నిలిచారు. ఇటీవల జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఓటమికి ఎల్జీ సక్సేనాతో వివాదం కూడా ఒక కారణమని భావిస్తున్నారు. దీంతో ఆయన కేంద్రం దృష్టిలో పడ్డారు. అలానే ప్రస్తుతం జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఉన్న సీనియర్ బీజేపీ నేత మనోజ్ సిన్హా పదవీ కాలం వచ్చే నెల 6వ తేదీతో ముగియనుంది. ఈయన గతంలో పార్టీ జాతీయ కౌన్సిల్‌లో సభ్యుడిగా వ్యవహరించడంతో పాటు మోదీ తొలి క్యాబినెట్‌లో కేంద్ర సహాయ మంత్రిగానూ పని చేశారు. ఆర్టికల్ 370 రద్దు అయిన తర్వాత జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ గా బాధ్యతలు చేపట్టిన సిన్హా పాలనలో తనదైన ముద్ర వేశారు. ఈ క్రమంలో సిన్హా పేరు కూడా ఉపరాష్ట్రపతి రేసులో వినిపిస్తోంది.

## రానా దగ్గుబాటికి మరోసారి
## నోటీసులు జారీ చేసిన ఈడీ




హైదరాబాద్: బెట్టింగ్ యాప్‌ల కేసులో సినీ నటుడు రానా దగ్గుబాటికి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) మరోసారి నోటీసులు జారీ చేసింది. విచారణకు హాజరయ్యేందుకు గడువు కావాలని రానా ఈడీని కోరారు. ఈ నేపథ్యంలో ఈడీ ఆయన విజ్ఞప్తిని మన్నించి, మరో తేదీని ఖరారు చేసింది. ఆగస్టు 11న తప్పకుండా విచారణకు హాజరు కావాలని తాజా నోటీసుల్లో పేర్కొంది. బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసినందుకు నిర్వాహకులు ఇచ్చిన పారితోషికానికి సంబంధించి మనీలాండరింగ్ జరిగిందనే అనుమానంతో ఈడీ దర్యాప్తు చేస్తోంది. ఈ క్రమంలో రానాతో పాటు సినీ నటులు ప్రకాశ్ రాజ్, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మి తదితరులకు ఈడీ నోటీసులు జారీ చేసింది. ఇంతకుముందు ఇచ్చిన నోటీసులు ప్రకారం రానా నేడు (జులై 23) విచారణకు హాజరు కావాల్సి ఉంది. అయితే, ఆయన ముందుగా నిర్ణయించిన కార్యక్రమాలు, సినిమా షూటింగ్‌ల కారణంగా విచారణకు హాజరు కాలేనని, కొంత గడువు కావాలని రానా కోరారు. ఆయన విజ్ఞప్తికి ఈడీ అంగీకరించింది. మంచు లక్ష్మి కూడా విచారణకు హాజరు కావడానికి సమయం కోరారు.

## జలమయం అయిన మాయపట్నం...
## స్పందించిన పవన్ కల్యాణ్

కాకినాడ: కాకినాడ జిల్లా ఉప్పాడ తీరంలో రాకాసి అలల ఉద్ధృతి కారణంగా మాయపట్నం గ్రామం జలమయం కావడంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెంటనే స్పందించారు. మాయపట్నం గ్రామంలోని ప్రజలకు తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని కాకినాడ జిల్లా కలెక్టర్ మరియు అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. మాయపట్నం గ్రామం నీట మునిగిన విషయం ఉప ముఖ్యమంత్రి దృష్టికి రాగానే, ఆయన వెంటనే కాకినాడ జిల్లా కలెక్టర్‌తో పాటు ఇతర అధికారులతో సమీక్ష నిర్వహించారు. అధికారులు అక్కడి ప్రస్తుత పరిస్థితిని వివరిస్తూ, మాయపట్నం వద్ద అలల తాకిడి తీవ్రంగా ఉండటంతో అనేక ఇళ్ళు నీట మునిగినట్లు తెలిపారు. దీనిపై స్పందించిన ఉప ముఖ్యమంత్రి, వరద బాధితులకు అవసరమైన అన్ని రకాల సహాయక చర్యలు అందించాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా, వారికి ఆహారం, పాలు, మరియు మంచి నీరు తక్షణమే అందించాలని ఆదేశించారు. అంతేకాకుండా, ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు వైద్య సిబ్బందిని, ఔషధాలను అందుబాటులో ఉంచుకోవాలని దిశానిర్దేశం చేశారు. రానున్న రోజుల్లో భారీ వర్ష సూచన ఉన్న నేపథ్యంలో, అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. గతంలో అక్కడి తీరంలో చేపట్టిన రక్షణ చర్యలు, నిర్మించిన రక్షణ గోడ, మరియు జియో ట్యూబ్ గురించి కూడా ఉప ముఖ్యమంత్రి ఆరా తీశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడటమే ప్రభుత్వ ప్రాధాన్యత అని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.

## పేదరికం లేని సమాజమే కోసమే పీ4 విధానం...

అమరావతి: ప్రపంచ దేశాలకు పెద్ద సవాలుగా మారిన పేదరికాన్ని నిర్మూలించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'పీ4 - పేదరికాన్ని పారద్రోలే కార్యక్రమం' అనే సమగ్ర విధానాన్ని రూపొందించిందని రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. మంగళవారం నాడు సచివాలయంలో మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన జరిగిన తెనాలి విజన్ యాక్షన్ ప్లాన్ సమావేశం అనంతరం ఆయన అధికారులతో కలిసి పీ4 పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పీ4 కార్యక్రమం వివరాలతో త్వరలో వెబ్‌సైట్‌ను కూడా అందుబాటులోకి తీసుకువస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎన్నారైలు, ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన తెనాలి వాసుల సహకారం తీసుకుంటామని, వారిని భాగస్వాములుగా మార్చే ప్రణాళికను చేపడుతున్నామని మంత్రి పేర్కొన్నారు. దీని ద్వారా ఎక్కువ మంది మహిళలకు, యువతకు ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం 2047 విజన్‌లో భాగంగా, 2029 నాటికి 50 లక్షల కుటుంబాలను పేదరికం నుంచి అభివృద్ధి వైపు నడిపించేందుకు ఈ బృహత్తర కార్యక్రమాన్ని రూపొందించిందని మంత్రి వివరించారు. పేదల సంక్షేమం, సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలను గుర్తించి వారికి అవసరమైన మద్దతు కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. నిరుపేద కుటుంబాలను "బంగారు కుటుంబాలుగా" మార్చడమే పీ4 ప్రధాన లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. తెనాలి నియోజకవర్గంలో సుమారు 14,280 బంగారు కుటుంబాలను ఇప్పటికే గుర్తించామని, వారికి అండగా నిలిచేందుకు 376 మంది వ్యక్తులు ముందుకు వచ్చారని మంత్రి నాదెండ్ల తెలిపారు. వీరు దాదాపు 3,289 మందిని దత్తత తీసుకున్నారని చెప్పారు. డేటా వెరిఫికేషన్ అనంతరం, వీరి సహాయంతో ఆ కుటుంబాలకు ఉపాధి, విద్యకు తోడ్పాటు, వ్యవసాయ సాగు మార్కెటింగ్, బ్యాంకు రుణాలు, దీర్ఘకాలిక వ్యాధులున్న వారికి వైద్య సహాయం వంటి అంశాల్లో సహాయం అందించడం జరుగుతుందన్నారు. త్వరలో తెనాలిలో మార్గదర్శకులతో పరిచయ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, ఈ యాక్షన్ ప్లాన్ తెనాలి నియోజకవర్గానికి ఒక రోడ్ మ్యాప్‌గా మారుతుందని మంత్రి నాదెండ్ల ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహా, తెనాలి ఎమ్మార్వో గోపాలకృష్ణ, కొల్లిపర ఎమ్మార్వో జి. సిద్ధార్థ, తెనాలి ఎంపీడీవో దీప్తి, కొల్లిపర ఎంపీడీవో విజయలక్ష్మి, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ లక్ష్మీపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# దుబాయ్‌ని చూస్తుంటే నాకు అసూయ వేస్తుంది



ఆగస్టు 15 నాటికి అన్ని సేవలు ఆన్‌లైన్‌లోనే అందుబాటులోకి తీసుకొస్తున్నాం. మెరుగైన సాంకేతికతతో అద్భుతాలు సృష్టించే కాలమిది. ఆరోగ్యం, సంపద, సంతోషకర సమాజ స్థాపనే మా లక్ష్యం. ప్రభుత్వం, ప్రైవేటు భాగస్వామ్యంతో రహదారుల వంటి అన్ని పనులు చేస్తున్నాం" అని తెలిపారు.

### మొట్ట మొదటి హైడ్రోజన్ వ్యాలీ ఏపీనే..

"కొత్తగా పీ4 విధానం తీసుకొస్తున్నాం.. పబ్లిక్, ప్రైవేటు, పీపుల్ పార్టనర్‌షిప్. లులు మాల్ అంతర్జాతీయంగా రిటైల్ కేంద్రాలు నిర్వహిస్తోంది. దావోస్‌లో నాలుగైదు సార్లు లులు మాల్ ప్రతినిధులను కలిసి ఏపీలో పెట్టుబడులు పెట్టాలని కోరాం. విజయవాడ, విశాఖలో లులు మాల్స్ ఏర్పాటుకు ఆ సంస్థ ముందుకొచ్చింది. భవిష్యత్ అంతా గ్రీన్ ఎనర్జీదే. గ్రీన్ హైడ్రోజన్, అమ్మోనియా ఎగుమతులకు విశాఖ, కాకినాడకు విస్తృత అవకాశాలు ఉన్నాయి. మొట్ట మొదటి హైడ్రోజన్ వ్యాలీ ఏపీనే. గ్రీన్ ఎనర్జీలో ఆకాశమే హద్దుగా అవకాశాలు ఉన్నాయి. త్వరలోనే గూగుల్ విశాఖలో అతిపెద్ద డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది. ఆరోగ్య రంగంలోనూ బిల్‌గేట్స్ ఫౌండేషన్‌తో పనిచేస్తున్నాం. సుందరమైన హరిత నగరంగా అమరావతిని నిర్మిస్తాం. ఈ ఏడాది 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఆకర్షిస్తాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం మార్చుకున్నాం. రాష్ట్రంలో మౌలిక వసతులకు ఎలాంటి కొరత లేదు. పోర్టులు, ఎయిర్‌పోర్టులు, మౌలిక సదుపాయాలు ఉన్నాయి. నీటి వనరుల పరంగా, వ్యవసాయ రంగంలో ఏపీ అగ్రస్థానంలో ఉంది" అని సీఎం వివరించారు. సదస్సుకు పలు దేశాల ప్రతినిధులు హాజరై పెట్టుబడి అవకాశాలు, ఆర్థికాభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించారు. దేశానికి ఏపీ ఈస్టర్న్ ఫుడ్ [illegible]ర్‌గా, మెరైన్ ఎక్స్‌పోర్టర్‌గా ఉందని మంత్రి టీజీ భరత్ అన్నారు. ఆక్వా ఉత్పత్తులతో పాటు పండ్ల ఎగుమతుల్లోనూ అగ్రస్థానంలో ఉందని చెప్పారు. ఏపీలో 9 మెగా ఫుడ్ పార్కులతో ఫుడ్ బౌల్ ఆఫ్ ఇండియాగా ఉందన్నారు. "ఏపీలో మూడు పారిశ్రామిక కారిడార్లు, 6 పోర్టులు ఉన్నాయి. విస్తృత మౌలిక సదుపాయాలు ఉన్నాయి. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా 21 రోజుల్లోనే అనుమతులు ఇస్తున్నాం. 38 మిలియన్ల మంది నైపుణ్యమున్న మానవ వనరులున్నాయి. యూఏఈకి ఏపీ నమ్మకమైన భాగస్వామిగా ఉంటుంది"అని అన్నారు.

## తెలంగాణలో మూడు రోజులు భారీ వర్షాలు..

హైదరాబాద్: బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ద్రోణి రేపటికి అల్పపీడనంగా మారే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. ఉపరితల ద్రోణి ప్రభావంతో తెలంగాణలో మరో మూడురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. బుధవారం జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఆసిఫాబాద్, ఆదిలాబాద్, మంచిర్యాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ఆయా జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలెర్ట్‌ను జారీ చేసింది. అలాగే జనగాం, సిద్దిపేట, వికారాబాద్, మహబూబ్‌నగర్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, నిర్మల్, కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, వరంగల్, హన్మకొండ, మహబూబాబాద్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడుతాయంది. దీంతో ఆయా జిల్లాలకు వాతావరణ కేంద్రం ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. నేడు కొత్తగూడెం, ఖమ్మం, వికారాబాద్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, ములుగు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు పడే సూచనలున్నాయని తెలిపింది. ఎల్లుండి నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, నిర్మల్, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది.

## తాలిపేరు ప్రాజెక్టుకు భారీగా వరద..

చర్ల: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని తాలిపేరు మధ్యతరహా ప్రాజెక్టుకు బుధవారం భారీగా వరద నీరు వచ్చి చేరింది. దీంతో ప్రాజెక్టు 15 గేట్లు ఎత్తి 28వేల క్యూసెక్కుల వరద నీటిని దిగువ గోదావరికి విడుదల చేస్తున్నారు. ఎగువ ఛత్తీస్‌గఢ్‌తో పాటు తెలంగాణలో కురుస్తున్న వర్షాలకు భారీగా వరద పోటెత్తింది. తాలిపేరుతో పాటు చింత వాగు, పగిడి వాగు, రోటెంత వాగు, రాళ్ల వాగు ఉద్ధృతంగా ప్రవహిస్తుండటంతో జలాశయానికి ఒక్కసారిగా వరద నీరు వచ్చి చేరింది. తాలిపేరు ప్రాజెక్టు నుంచి వరద పరవళ్లు తొక్కుతూ ఉండటంతో దిగువ తేగడ వద్ద లో లెవల్ చప్టా నీటమునిగింది. వరద పరిస్థితిని ఏఈ సంపత్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఈతవాగు వరద రోడ్డుపైకి చేరడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మరోవైపు రామచంద్రాపురం, బత్తినపల్లి, బట్టి గూడెం తదితర గ్రామాల్లో వాగులు పొంగుతున్నాయి.

## ఉపరాష్ట్రపతి ఎన్నికలకు
## కసరత్తు మొదలుపెట్టిన ఎన్నికల సంఘం

ఢిల్లీ: జగదీప్ ధన్‌కడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఉపరాష్ట్రపతి పదవి కోసం త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. అందుకోసం కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే కసరత్తు మొదలుపెట్టింది. ఈ కసరత్తు పూర్తవగానే ఎన్నికల షెడ్యూల్‌ను వెల్లడించనుంది. ఇప్పటికే ఉపరాష్ట్రపతి ఎన్నికల కోసం ఎలక్టోరల్ కాలేజీని సిద్ధం చేయడంలో, రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను నియమించడంలో ఎన్నికల సంఘం బిజీ అయిపోయింది. ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతి పదవి ఖాళీకాగానే రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం ఎన్నికల సంఘం ఎన్నికలు నిర్వహిస్తుంది. ఆ మేరకు ఉపరాష్ట్రపతి ఎన్నికల కోసం ఈసీ కసరత్తు చేస్తోంది. అనారోగ్య కారణాలతో తాను ఉపరాష్ట్రపతి పదవి నుంచి తప్పుకుంటున్నానని పేర్కొంటూ జగదీప్ ధన్‌కడ్ సోమవారం రాత్రి రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు తన రాజీనామా పంపారు. రాష్ట్రపతి నిన్న ఆయన రాజీనామాకు ఆమోదం తెలిపారు. అనంతరం కేంద్ర హోంశాఖకు పంపారు. కేంద్ర హోంశాఖ ఉపరాష్ట్రపతి రాజీనామాను ఆమోదించిన విషయాన్ని పార్లమెంట్ ఉభయసభలకు సభాధ్యక్షుల ద్వారా తెలియజేసింది.

## భారత్-పాక్ ఘర్షణలో
## ఐదు యుద్ధ విమానాలు ధ్వంసం..

ఢిల్లీ: భారత్-పాకిస్థాన్ మధ్య గత మేలో జరిగిన సైనిక సంఘర్షణపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. 'ఐదు ఫైటర్ జెట్లు కూల్చివేయబడ్డాయి' అని పేర్కొన్నారు. ఆయన వ్యాఖ్యలు భారత రాజకీయాల్లో దుమారం రేపాయి. ఈ సంఘర్షణలో అమెరికా మధ్యవర్తిత్వం ద్వారానే శాంతి స్థాపన జరిగిందన్న ట్రంప్ వాదనను భారత్ ఖండిస్తూ వస్తోంది. తమ 'ఆపరేషన్ సిందూర్' సమయంలో రెండు దేశాల సైనిక అధికారుల మధ్య నేరుగా జరిగిన చర్చల ఫలితమే శాంతి ఒప్పందమని భారత్ స్పష్టం చేసింది. అయితే, ట్రంప్ పదేపదే చేస్తున్న వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా స్పందించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దీనిపై దేశానికి స్పష్టత ఇవ్వాలని గట్టిగా డిమాండ్ చేసింది.

జెట్ల సంఖ్యపై సస్పెన్స్

వాషింగ్టన్‌లో రిపబ్లికన్ సెనేటర్లతో జరిగిన డిన్నర్‌లో ట్రంప్ మాట్లాడుతూ "భారత్, పాకిస్థాన్ మధ్య జరిగిన ఘర్షణలో ఐదు జెట్లు కూల్చివేయబడ్డాయి. ఇవి రెండు అణు శక్తి దేశాలు" అని వ్యాఖ్యానించారు. అయితే, ఈ జెట్లు ఏ దేశానికి చెందినవో ఆయన స్పష్టం చేయలేదు. ట్రంప్ వ్యాఖ్యలు భారత రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ఎక్స్‌లో పోస్ట్ చేస్తూ "మోదీజీ, ఐదు జెట్ల గురించి నిజం ఏమిటి? దేశానికి తెలుసుకునే హక్కు ఉంది" అని సూటిగా ప్రశ్నించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జైరామ్ రమేశ్ మాట్లాడుతూ.. ట్రంప్ ఈ వాదనను 24 సార్లు పునరావృతం చేశారని, ఈ విషయంలో ప్రధానమంత్రి మోదీ నిశ్శబ్దంగా ఉండటం సరికాదని విమర్శించారు.

కూల్చివేత వాదనలు.. భారత్ వైఖరి

భారత్‌కు చెందిన ఆరు జెట్లు, అందులో మూడు రఫేల్ ఫైటర్ జెట్లను తాము కూల్చివేసినట్టు పాకిస్థాన్ వైమానిక దళం ప్రకటించింది. అయితే, ఈ వాదనలను భారత్‌తో పాటు రఫేల్ తయారీ సంస్థ డస్సాల్ట్ ఏవియేషన్ సీఈవో ఎరిక్ ట్రాపియర్ కూడా ఖండించారు. భారత రక్షణ శాఖ చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత వైమానిక దళం (ఐఏఎఫ్) కొన్ని విమానాలను కోల్పోయినప్పటికీ, ఆ తర్వాత తప్పిదాలను సవరించుకుని పాకిస్థాన్‌లో 300 కిలోమీటర్ల లోపలికి వెళ్లి కచ్చితమైన దాడులు చేసినట్టు తెలిపారు. అయితే, కూల్చివేయబడిన జెట్ల సంఖ్యను భారత్ అధికారికంగా ఇంతవరకు వెల్లడించలేదు.

కాంగ్రెస్ డిమాండ్.. పార్లమెంట్‌లో చర్చకు పట్టు

ఈ విషయంలో ప్రధానమంత్రి మోదీ నిశ్శబ్దంగా ఉండటాన్ని కాంగ్రెస్ తీవ్రంగా విమర్శిస్తోంది. ఈ నెల 21 నుంచి ప్రారంభమైన పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఈ అంశంపై చర్చ జరపాలని డిమాండ్ చేసింది. "ట్రంప్ ఈ వాదనను 70 రోజుల్లో 24 సార్లు చెప్పారు. మోదీ ఎందుకు మౌనంగా ఉన్నారు?" అని జైరామ్ రమేశ్ ప్రశ్నించారు.

## చంద్రబాబు విజన్ నచ్చింది...
## అందుకే ఆరు నెలల్లోనే వచ్చాం

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రి అబ్దుల్లా బిన్ గత రాత్రి సమావేశం కావడం తెలిసిందే. ఈ భేటీలో రాష్ట్రంలో పెట్టుబడులకు సంబంధించిన అంశాలపై విస్తృతంగా చర్చించారు. విజయవాడలో జరిగిన ఇన్వెస్టోపియా గ్లోబల్ కార్యక్రమంలోనూ యూఏఈ ఆర్థిక మంత్రి అబ్దుల్లా బిన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "దావోస్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు గారితో కేవలం 5 నిమిషాలు మాట్లాడాను. ఆయన విజన్, ఆలోచనా విధానం నాకు ఎంతగానో నచ్చాయి. అందుకే ఆరు నెలల్లోనే ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు మేము సిద్ధమయ్యాం" అని వెల్లడించారు. ఏపీలో యూఏఈ పెట్టుబడులతో పర్యాటక రంగంలోనూ గణనీయమైన పురోగతి సాధించే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## ట్రంప్ వ్యాఖ్యలపై మరోసారి
## కేంద్రానికి రాహుల్ గాంధీ ప్రశ్న

అయితే అదే నిజం. ఇది కేవలం కాల్పుల విరమణ వరకే కాదు, మనం చర్చించాల్సిన చాలా పెద్ద సమస్యలు ఉన్నాయి. కాల్పుల విరమణ చేయించినట్లు 25 సార్లు ట్రంప్ చెప్పారు. అసలు ట్రంప్ ఎవరు? అది ఆయన పని కాదు కదా, ప్రధానమంత్రి సమాధానం ఇవ్వడం లేదు" అని రాహుల్ గాంధీ అన్నారు. భారత్-పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పించామని మంగళవారం కూడా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి అన్నారు. ఈ ఘర్షణలో ఐదు విమానాలు కూలిపోయినట్లు చెప్పారు. కాకపోతే, ఏ దేశానివో మాత్రం వెల్లడించలేదు. ఈ ఘర్షణ అణుయుద్ధం వరకు వెళ్లలేదని అన్నారు.

## కీలక పరిణామం...
## రాష్ట్రపతిని కలిసిన రాజ్యసభ
## డిప్యూటీ చైర్మన్ హరివంశ్

ఢిల్లీ: ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో రాజ్యసభ కార్యకలాపాలు చూసుకోనున్న డిప్యూటీ చైర్మన్ హరివంశ్ రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నిన్న రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిశారు. ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా చేసిన మరుసటి రోజే రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ రాష్ట్రపతిని కలవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఆరోగ్య కారణాల రీత్యా తన పదవికి రాజీనామా చేసినట్టు జగదీప్ ధన్‌ఖడ్ పేర్కొన్నప్పటికీ, ఆయన రాజీనామాపై పలు ప్రతిపక్షాలు అనుమానాలు వ్యక్తం చేశాయి. ఆయనతో బలవంతంగా రాజీనామా చేయించారంటూ విపక్షాలు ఆరోపిస్తున్నాయి. జగదీప్ ధన్‌ఖడ్ పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలిరోజే తన పదవికి రాజీనామా చేయడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. అయితే, రాష్ట్రపతి భవన్ 'ఎక్స్' ఖాతాలో రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్, రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో భేటీకి సంబంధించిన ఫోటోను షేర్ చేసింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ఆయన మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలుస్తోంది. ఉపరాష్ట్రపతి రాజీనామాతో రాజ్యసభ చైర్మన్ పదవి సైతం ఆటోమెటిక్‌గా ఖాళీ అయింది. ఉపరాష్ట్రపతి ఎగువ సభకు ఎక్స్ అఫిషియో చైర్మన్. ఈ పరిస్థితుల్లో ఆయన రాజీనామాకు రాష్ట్రపతి ఆమోదం తెలపడంతో పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో రాజ్యసభ కార్యకలాపాలు మొత్తం డిప్యూటీ చైర్మన్ హరివంశ్ చూసుకోనున్నారు.

# రసాయన ఎరువులు విచక్షణ రహితంగా వాడరాదు: జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు




నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్): గోస్పాడు మండలం జిల్లెల్ల గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మినుము, సోయాబీన్ పంటల్లో తీసుకోవలసిన సస్యరక్షణ చర్యల గురించి జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు సరళమ్మ, వ్యవసాయ అధికారి హేమ సుందర్ రెడ్డి,గోస్పాడు మండల వ్యవసాయ అధికారి స్వప్నిక రెడ్డి రైతులకు అవగాహన కల్పించారు. రసాయన ఎరువులు విచక్షణ రహితంగా వాడరాదని మోతాదుని అనుసరించి వాడాలని,అవసరం మేరకే ఎరువులు వదలని సూచించారు.ఎన్.పి.ఎస్.ఎస్ ఆప్ ద్వారా , సకాలంలో చీడపీడలు గుర్తించి సస్యరక్షణ చర్యలు చేపట్టాలని లేకపోతే నష్టం వాటిల్లుతుందని కేంద్ర ప్రభుత్వం సాంకేతిక పరిజ్ఞానంతో సమగ్ర సస్యరక్షణ చర్యలు రైతులకు తెలియ చేయాలని ప్రత్యేకంగా ఈ యాప్ ను అందుబాటులోకి తెచ్చింది .పంటలకు చీడపీడలు పడితే ఫోన్లో ఫోటో తీసి పంపితే చాలు క్షణాల్లో సస్యరక్షణ చర్యలను నిపుణులు తెలియజేస్తారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రామకృష్ణ, నాగార్జున, అగ్రికల్చర్ అసిస్టెంట్ దివాకర్ రెడ్డి మరియు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు



చింతలపూడి నియోజకవర్గం, (శుభోదయం న్యూస్): ఈ రోజు చింతలపూడి నియోజకవర్గం చింతలపూడిలో జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో రాష్ట్ర హోం శాఖ మంత్రివర్యులు శ్రీమతి వంగలపూడి అనిత. స్థానిక శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ మరియు జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ శ్రీమతి ఘంటా పద్మశ్రీ గార్లతో కలిసి పాల్గొన్న ఆప్కాబ్ చైర్మన్ మరియు ఏలూరు డిసిసిబి చైర్మన్ గన్ని వీరాంజనేయులు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ సమస్యలు తెలుసుకుంటూ కూటమి పాలనలో సాధించిన విజయాలను అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను మరియు రాబోయే రోజుల్లో అమలు చేయనున్న హామీలను ప్రజలకు వివరించడం జరిగింది. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు.

## రైతుల గుండె చప్పుడు విని, వెంటనే పరిష్కారం చూపిన ప్రజా నాయకుడు : పుట్టా సుధాకర్ యాదవ్




బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ - శివారెడ్డి (శుభోదయం న్యూస్): బ్రహ్మం గారి మఠం మండలంలోని నాగిశెట్టిపల్లె చెరువు తూము నిర్మాణ పనులు ప్రస్తుతం శరవేగంగా కొనసాగుతున్నాయి. గత ఏడాది నీటిమట్టం అత్యధికంగా ఉన్న సమయంలో పాత తూము విరిగిపోయి చెరువులోకి పడిపోవడంతో ఇరిగేషన్ అధికారులు తాత్కాలికంగా తూమును మూసివేశారు. అనంతరం సంవత్సర కాలంగా చెరువులో నిల్వ ఉన్న నీరు లీకేజీ రూపంలో వెలుపలికి వెళ్లింది. అదే నీటిని రైతులు సాగుకు వినియోగించారు. అయితే దీర్ఘకాలిక పరిష్కారంగా కొత్త తూము నిర్మాణాన్ని కోరుతూ స్థానిక రైతులు అప్పట్లో అధికారులకు, ప్రజాప్రతినిధులకు మీడియా ద్వారా పలుమార్లు సమస్యను తెలియజేస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. నాగిశెట్టిపల్లె రైతుల సమస్యను అత్యంత సీరియస్‌గా తీసుకున్న మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ స్వయంగా ఇరిగేషన్ శాఖ అధికారులతో చర్చలు జరిపి, తక్షణ చర్యలు తీసుకునేలా కృషి చేశారు. ప్రభుత్వ అంగీకారంతో నూతన తూము నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి, పనులను వేగవంతం చేశారు. ప్రస్తుతం తూము నిర్మాణం చివరి దశలో ఉండగా, రానున్న 15 రోజుల్లో రైతుల వినియోగానికి సిద్ధంగా ఉండబోతోంది. ఇదంతా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ చొరవ వల్లనే సాధ్యమైందని గ్రామస్తులు గర్వంగా చెబుతున్నారు ఈ సందర్భంగా నాగిశెట్టిపల్లెలోని పలువురు రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ చెరువు తూము విరిగిపోవడంతో మా భూములకు నష్టం జరుగుతుందేమోనని భయపడ్డాం. కానీ పుట్టా సుధాకర్ యాదవ్ మాకు ధైర్యం చెప్పారు, వెంటనే స్పందించి నిర్మాణ పనులు మొదలు పెట్టించారు. పుట్టా గెలుపు అభివృద్ధి మలుపు, అంశాన్ని మరోసారి నిజం చేశారని రైతులు ఆనందాన్ని వ్యక్తం పరిచారు. గ్రామీణ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్న పుట్టా సుధాకర్ యాదవ్ పట్ల రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి నాయకులే నిజమైన ప్రజానాయకులని నాగిశెట్టిపల్లె వాసులు గర్వంగా చెబుతున్నారు.

# ఆటో డ్రైవర్లకు పలు విషయాలపై అవగాహన కల్పించిన ఎస్సై గోపి



తనకల్లు, రిపోర్టర్ రవీంద్ర (శుభోదయం న్యూస్): తనకల్లు మండలం కొక్కంటి క్రాస్ వద్ద ఆటో డ్రైవర్లతో తనకల్లు ఎస్సై గోపి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు, ప్రమాద నివారణ చర్యలపై వారికి అవగాహన కల్పించడమే కాకుండా, వాహనాలను నిబంధనలకు అనుగుణంగా నడపాలని సూచనలు ఇవ్వబడినవి. ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చుని, ప్రజల ప్రాణాలు రక్షించవచ్చని ఆటో డ్రైవర్లకు తెలియజేయబడింది. ఈ కార్యక్రమంలో తనకల్లు ఎస్ఐ గోపి మరియు హెడ్ కానిస్టేబుల్ నాగ సుబ్బయ్య పాల్గొన్నారు.

## హరిహర వీరమల్లు చరిత్ర సృష్టిస్తుంది జనసేన పార్టీ నాయకుడు లక్ష్మణ్ కుటాల సినిమా అఖండ విజయం సాధించాలని బైక్ ర్యాలీ




తనకల్లు, రిపోర్టర్ రవీంద్ర (శుభోదయం న్యూస్): జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నటించిన హరి హర వీరమల్లు చిత్రం అఖండ విజయం సాధించాలని కోరుతూ " కదిరి నియోజక వర్గం ఇంచార్జీ భైరవ ప్రసాద్ గారి ఆధ్వర్యంలో భవనం నుంచి కదిరి పట్టణంలో ప్రధాన కూడళ్లలో పెద్దయెత్తున బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ బైక్ ర్యాలీలో పెద్దయెత్తున జనసేన పార్టీ నాయకులు లక్ష్మణ్ కుటాల, మరియు కార్యకర్తలు మెగా అభిమానులు పాల్గొన్నారు. బైక్ ర్యాలీ నీ విజయవంతం చేసినందుకు భైరవ ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.




# : ప్రజలకు రెవిన్యూ చట్టాలపై పూర్తి అవగాహన కల్పించాలి




జంగారెడ్డిగూడెం- డివిజన్ ఇంచార్జ్ -జులై 23 (శుభోదయం న్యూస్): కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో బుధవారం " రెవిన్యూ అంశాలు మరియు రీ-సర్వే లపై రాష్ట్ర భూపరిపాలన శాఖ అదనపు చీఫ్ కమీషనర్ మరియు సర్వే శాఖ డైరెక్టర్ ఎన్.ప్రభాకర్ రెడ్డి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, జిల్లా జాయింటు కలెక్టరు పి.ధాత్రిరెడ్డి సంయుక్తంగా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆగస్టు 15 వ తేదీనాటికి నిరుపేదలకు ఇండ్ల స్థలాల పట్టాలు సిద్ధం చెయ్యాలని, జీవోయంయస్ నెంబరు 30 ప్రకారం ఆక్రమణల రెగ్యులేషన్స్ , పిజిఆర్ యస్, రీ సర్వే,తదితర అంశాలపై మండలాలు వారీగా సుదీర్ఘంగా సమీక్షించి ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. ప్రగతిలో వెనుక పడ్డ మండలాలు అధికారులు పట్ల అసహనం వ్యక్తం చేశారు. పిజిఆర్ యస్ కార్యక్రమంలో వచ్చిన ప్రతి అర్జీని శాశ్వత పరిష్కారం చూపాలని, అదే ఫిర్యాదు మరల వస్తే ఆ అధికారి వైఫల్యం చెందినట్లేనని అన్నారు. జిల్లాలో కొన్ని రీ సర్వే పనులు క్షేత్రస్థాయిలో పరిశీలించానని, కొన్ని తప్పులు గమనించి



మొదటి తప్పుగా హెచ్చరికతో సరిపెట్టానని అన్నారు.మరల జిల్లా పర్యటనకు వచ్చి నప్పుడు ఆకస్మికంగా తనిఖీలు చేస్తానని ఇదే సంఘటనలు పునారావతం అయితే సంబంధిత అధికారులను,సిబ్బందిని బాధ్యులను చేసి సస్పెండ్ చేస్తానని ప్రభాకర రెడ్డి హెచ్చరించారు. 100 సంవత్సరాలు తర్వాత జరుగుతున్న రీ-సర్వే కార్యక్రమాన్ని ఛాలెంజీగా స్వీకరించాలని,రీ-సర్వే పూర్తి అయిన గ్రామాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులను పిలిచి ఒక పండుగ కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. ప్రజలకు,భావితరాలకు తెలిసేలా విజయగాథ పుస్తకాన్ని ప్రచురించి,ఒక డాక్యుమెంటును రూపొందించాలని అన్నారు. ప్రింటు అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులను ఈ కార్యక్రమానికి ఆహ్వానించి రాష్ట్రం నలుమూలలు కవరేజీ అయ్యేలా చూడాలన్నారు. ఇటువంటి విజయగాథలు మన సర్వీసులో ఒక చరిత్రాత్మక సంఘటనగా నిలుస్తాయని అన్నారు. రెవిన్యూశాఖలో పనిచేయడం గొప్ప అదృష్టంగా భావించి, ప్రజలకు,రైతులకు మంచి సేవలు అందించి మన్ననలు పొందాలన్నారు.రెవెన్యూ శాఖ ఒక వ్యవస్థ అని, రెవిన్యూ శాఖలో ఎక్కువ మొత్తంలో నవీకరణ విషయాలు ఉంటాయని,ఎప్పటికప్పుడు అధికారులు, ఉద్యోగులు అప్డేట్ కావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తెలియకపోవడం తప్పు కాదని తెలుసుకోకపోవడం తప్పని అన్నారు.నేర్చుకోవడంలో చిన్న,పెద్ద ఉద్యోగి అనే భావన ఉండకూడదని అన్నారు. ఎన్నికలు, ప్రకృతి వైపరీత్యాలు తదితర సందర్భాలలో రెవెన్యూ శాఖ ప్రాముఖ్యత చాలా ఉంటుందన్నారు.మన రెవిన్యూ శాఖను చూసి మిగతా శాఖలువారు ఆదర్శంగా తీసుకునేలా స్ఫూర్తిదాయకంగా ఉండాలని అన్నారు. రెవెన్యూ శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలు, భూ వ్యవహారాలు, వివిధ ప్రయోజనాల కోసం అందించే ధృవీకరణ పత్రాలు, నీటి పన్నుతో సహా పలు అంశాలపై పూర్తి అవగాహన పొంది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలను సాధించాలని అన్నారు. రెవెన్యూ శాఖ తరపున భవిష్యత్ లో చేపట్టాల్సిన భూ వ్యవహారాల సమస్యలతో పాటు, ప్రజలకు అందించే అన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు పూర్తి స్థాయిలో అందించే విధముగా రెవెన్యూ ఉద్యోగులు అందరు ప్రభుత్వానికి పూర్తి సహకారము అందించాలని అన్నారు.రెవెన్యూ ఉద్యోగులు రూల్స్ అనుసరిస్తూ మనసు పెట్టి పనిచేసి లక్ష్యాలను అధికమించాలని అన్నారు. రెవిన్యూ శాఖలో పనిచేసే వారికి గుర్తింపు,గౌరవం ఉంటుందని అన్నారు. రెవిన్యూ శాఖకు సంబందించి ప్రతీ విషయాన్ని క్షుణంగా నేర్చుకోవాలని, శాఖకు ఉన్నటువంటి సామర్ధ్యము, శక్తిని ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని అన్నారు. ప్రజలకు రెవెన్యూ శాఖపై నమ్మకం కలిగే విధంగా ఉండాలని,రెవెన్యూ శాఖలో ప్రతి ఫైల్ ఒక లైఫ్ అని జాగ్రత్తగా నిర్వహించాలని అన్నారు.ఎంత నేర్చుకున్నను కాలానుగుణంగా వచ్చే సాంకేతికను అందిపుచ్చు కోవడానికి ప్రతి ఒక్కరికి అవగాహన చాలా అవసరం అని అన్నారు. రెవెన్యూ శాఖను ఉన్నతికి, అభివృద్ధికి అధికారులు,సిబ్బంది అందరూ కలిసికట్టుగా పనిచేసి లక్ష్యాలను అధిగమించాలని రాష్ట్ర భూ పరిపాలన శాఖ చీఫ్ కమీషనరు యన్.ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు,నూజివీడు సబ్ కలెక్టరు బచ్చు స్మరణ్ రాజ్,ఏలూరు ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి యస్ కె.హబీబ్ భాషా, జిల్లా కలెక్టరేటు సూపర్డెంట్లు, తహాశీల్దార్లు, సర్వే అధికారులు, డిప్యూటీ తహాశీల్దార్లు, వ్యవసాయ శాఖ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# బీసీ వసతి గృహం తనిఖీ



నల్లచెరువు, మండలం రిపోర్టర్ - మాలిక్ బాషా, జులై 23(శుభోదయం న్యూస్) : మండల కేంద్రంలోని బీసీ వసతి గృహాన్ని ఎంపీడీవో రఘునాథ గుప్తా, ఏవో రామకృష్ణ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని విద్యార్థుల గదులను పరిశీలించారు. వసతిగృహం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం వసతి గృహంలోని మూత్రశాలలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. విద్యార్థులు ఎటువంటి అనారోగ్య కారణాలతో బాధపడుతున్న వెంటనే సంబంధిత ప్రభుత్వ వైద్యశాల నందు సంప్రదించి వైద్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు.ప్రతి ఒక్కరూ బాగా చదివి పాఠశాలకు,వసతి గృహానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రఘునాథ్ గుప్త, రామకృష్ణ, వసతి గృహ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం పోలీస్ స్టేషన్ ను ప్రారంభోత్సవం చేసిన హెూంమంత్రి వంగలపూడి అనిత

### ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



జంగారెడ్డిగూడెం -డివిజన్ ఇంచార్జ్- జూలై 23 (శుభోదయం న్యూస్): పోలవరం నియోజకవర్గంలోని బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి మండలాల్లో రూ. 7.50 కోట్ల వ్యయంతో నిర్మించిన ఆధునిక పోలీస్ స్టేషన్ భవనాల ప్రారంభోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో హెూంమంత్రి వంగలపూడి అనిత తో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన



సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి ఆత్మీయంగా స్వాగతించారు. ఈ సందర్భంగా హెూంమంత్రి మాట్లాడుతూ, "ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పోలవరం, అమరావతిని అభివృద్ధికి రెండు కళ్లుగా భావిస్తున్నారు. అభివృద్ధి వేగంగా సాగాలంటే శాంతి భద్రతల పరిరక్షణ అత్యంత ముఖ్యమైనది. పోలీసింగ్ వ్యవస్థ బలోపేతానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే ఈ భవనాల నిర్మాణ లక్ష్యం," అని చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు గారు మాట్లాడుతూ, "పోలవరం ప్రాంతాన్ని రాష్ట్రంలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం. దీనిలో భాగంగానే పోలీస్ స్టేషన్ల వంటి కీలక మౌలిక వసతుల్ని మరింత బలోపేతం చేస్తున్నాం," అని పేర్కొన్నారు.

## సు పరిపాలన తొలి అడుగు ఏలూరు జిల్లా అప్పన్న వీడులో ప్రారంభించిన దెందులూరు ఎమ్మెల్యే



నూజివీడు ప్రతినిధి జూలై 23 (శుభోదయం న్యూస్): సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ రావు. బీసీ కార్పొరేషన్ చైర్మన్ ఎస్ సవిత అప్పన వీడుగ్రామంలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి దర్శించుకుని. అప్పన వీడిలో అంబేద్కర్ గారికి పూలదండ వేసి ఇంటింటికి తొలి అడుగు కార్యక్రమం మొదలుపెట్టారు.కూటమిప్రభుత్వం వచ్చాక ప్రజలు ఎంతో ఆనందంతో ఉన్నారని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ రావు అన్నారు. బీసీ కార్పొరేషన్ మంత్రి ఎస్ సవిత మాట్లాడుతూ ప్రభుత్వం స్కూల్ పిల్లలకు సీఎం చంద్రబాబు నాయుడు పిల్లలు తల్లిదండ్రులకు తల్లికి వందనం పథకం వలన ఎంతో మేలు జరిగిందని చెప్పినారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు. అభిమానులు కూటమి ప్రభుత్వం కార్యకర్తలు. పెదపాడు ఎస్సై శారద సతీష్ సి.ఐ రాజశేఖర్ . కాపు కార్పొరేషన్ డైరెక్టర్ లావంటి శ్రీనివాసరావు. అభయాంజనేయ స్వామి చైర్మన్ వేమూరి శ్రీనివాసరావు. తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థికి కలెక్టర్ సాయం అడిగిన వెంటనే గురుకులంలో సీటు కేటాయింపుపై తాతా మనవళ్లలో ఆనందం



జంగారెడ్డిగూడెం -డివిజన్ ఇన్చార్జ్ -జూలై 23 (శుభోదయం న్యూస్): జిల్లా కలెక్టర్




కె.వెట్రిసెల్వి పై ప్రశంసలు కురిపించిన విద్యార్థి కుటుంబ సభ్యులు ఆయన వయసు 72 ఏళ్ళు.. తన కూతురికి ఇద్దరు పిల్లలు.. సుమారు 15 ఏళ్ల క్రితం ఆమె నుంచి భర్త విడిపోయారు. అప్పటి నుంచి ఆ పిల్లలను ఆయనే పోషిస్తున్నారు. చదివిస్తున్నారు. ఈ క్రమంలో తన రెండో మనవడు తాడిగడప మహేష్ కు డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో 6వ తరగతి సీటు కోసం ఏలూరు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి వద్దకు వచ్చారు. తమకేమీ ఇతర అవసరాలు వద్దని, కేవలం తన మనవడి చదువు కోసం సాయం చేయాలని కోరారు. విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాలు కోసం పూర్తి స్థాయిలో దృష్టి సారించిన కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆ పిల్లలకు అండగా నిలిచారు. చదువు కోసం ఏ ఒక్క పిల్లాడు తల్లడిల్లిపోకూడదని ఆమె పలుసార్లు అధికారులకు తగిన ఆదేశాలు ఇచ్చారు. కాగా తన మనవడికి సాయం చేయాలని వచ్చిన వృద్ధుడి అర్జీని పరిశీలించి.. తక్షణమే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో సీటు ఇప్పించారు. ప్రస్తుత రోజుల్లో కనీస అవసరాల కోసం అందరి చుట్టూ తిరుగుతున్నా.. ఫలితం ఉండటం లేదని.. ఏలూరు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి పిల్లల భవిష్యత్తు కోసం ఎలాంటి సాయం అయినా చేస్తారని తెలుసుకుని వచ్చానని తన నమ్మకాన్నినిలబెట్టారని లింగపాలెం మండలం తిమ్మక్కపాలేనికి చెందిన 72 ఏళ్ల వృద్ధుడు బుల్లా నాగేశ్వరరావు తెలిపారు. అడిగిన వెంటనే తమ మనవడి చదువు కోసం కలెక్టర్ కె. వెట్రిసెల్వి సాయం చేశారని ఆయన కొనియాడారు.

# పొలం పిలుస్తుంది కార్యక్రమం





త్రిపురాంతకం, మండల రిపోర్టర్ - గుత్తా మూర్తయ్య (శుభోదయం న్యూస్ ): త్రిపురాంతకం మండలం లోని ఎండువారిపాలెం గణపవరం గ్రామాలలో వ్యవసాయశాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.సంగ మహేశ్వర్ రెడ్డి ముందుగా గ్రామలలో సాగు చేసిన ప్రధాన పంటలను క్షేత్ర పర్యటన చేసి రైతులకు పలు సూచనలు చేసారు. ప్రస్తుతం గ్రామాలలో పెసర పంట సాగులో ఉన్నది. కాబట్టి పెసర సాగు చేసిన ప్రతి రైతు తప్పనిసరిగా వాతావరణ భీమా కింద చొప్పున పంటల భీమా నమోదు చేసుకోవాలని తెలిపారు. అలాగే ప్రస్తుతం పెసర పంట వర్షా భావ పరిస్థితి ఉన్నది.అలాగే అన్నదాత సుఖీభవ పథకం ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ముఖ్యంగా గ్రామాలలో ఉన్న రైతులు సిసిఆర్సి కార్డులు కౌలు రైతు కార్డులు తీసుకొని రైతులతో వివరించడం జరిగినది. కౌలు రైతు కార్డు వలన రైతులలో పంట నమోదు చేపించవలసిందిగా కోరడం అయింది అదేవిధంగా ఎరువులు రైతులు కావాల్సిన వారు గ్రామ వ్యవసాయ సహాయకున్ని వద్దకు ముందుగా నమోదు చేసుకోవాల్సిందిగా వివరించడం జరిగినది. మన వ్యవసాయ శాఖ తరపున ఇంకా ఎవరికైనా కందులు కావాల్సిన వారు ఎల్ఆర్జీ -52 రకం వెరైటీ సప్లై చేయబడును. ఇందులో భాగంగా రైతులకు ఇన్సూరెన్స్ కంపెనీ వారు పాల్గొని పంటలకు పంటల బీమా నమోదు చేపించవలసిందిగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి సంగమహేశ్వర్ రెడ్డి గ్రామ వ్యవసాయ సహాయకులు మస్తాన్ నాయక్ వెంకటరామిరెడ్డి మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా బట్టు విద్యాసంస్థల చైర్మన్ రమణారెడ్డి జన్మదిన వేడుకలు.



దోర్నాల మండల రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్ ):ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున డిగ్రీ కళాశాల, బట్టు విద్యాసంస్థల చైర్మన్ బట్టు రమణారెడ్డి జన్మదిన వేడుకలు కళాశాల నందు కుటుంబ సభ్యులు కళాశాల విద్యార్థులు, సిబ్బంది ఆధ్వర్యంలో బుధవారం కళాశాలలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు కళాశాల విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాగులో ఉన్న భూములను బలవంతంగా తొలగించాలని ప్రయత్నిస్తే ఆత్మహత్యలే శరణ్యం

యానాదుల సంక్షేమ సంఘం, నాయకులు

ఎదుట విలపించిన కమ్మవారిపల్లి యానాదులు





నెల్లూరు జిల్లా ప్రతినిధి శ్రీనివాసులు శుభోదయం న్యూస్ : సైదాపురం మండలం మొలకలపూండ్ల రెవెన్యూ కమ్మవారిపలి గ్రామంలో అనేక సంవత్సరాలుగా యానాదులు సాగు చేసుకుంటున్న భూములను బలవంతంగా ఖాళీ చేయించేందుకు సైదాపురం రెవెన్యూ అధికారులు ప్రయత్నాలు చేస్తూ యానాదులకు పదేపదే నోటీసులు పంపుతున్నారు. ఈ విషయాన్ని స్థానిక కాలనీవాసులు యానాదుల సంక్షేమ సంఘం దృష్టికి తీసుకురాగా ఈరోజు యానాదుల సంక్షేమ సంఘం, బృందం ఆ గ్రామానికి వెళ్లి బాధితులతో మాట్లాడి అనంతరం సైదాపురం ఎమ్మార్వో గారితో పై సమస్యపై చర్చించడం అయినది గతంలో పని చేసిన ఎమ్మార్వో గారు ఇలాంటి ప్రయత్నాలు చేయగా తాము కలెక్టర్, జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆ ప్రయత్నాలను విరమించుకున్నారని మళ్లీ ప్రస్తుత ఎమ్మార్వో గారు అలాంటి ప్రయత్నాలు చేస్తున్నారని, ఇది సరైనది కాదని ఎమ్మార్వో గారికి స్పష్టం చేయడమైనది. యానాదుల మైన తాము సాగు చేసుకుంటున్న పొలాల జోలికి వస్తే తమకు ఆత్మహత్యలే శరణమని బాధిత యానాదులు ఎమ్మార్వో గారికి తెలియజేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ గారు మరియు ఉన్నతాధికారులు స్పందించి యానాదులు సాగు చేసుకుంటున్న పొలాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయాలని సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసి పెంచలయ్య కోరడమైనది. ఈ కార్యక్రమంలో యానాదుల సంక్షేమ సంఘం, రాష్ట్ర అధ్యక్షులు కెసి. పెంచలయ్య గారు, తిరుపతి జిల్లా అధ్యక్షులు, తలపల చెంచు మల్లికార్జునరావు, మహిళా అధ్యక్షురాలు చెంబేటి ఉష, స్థానిక గిరిజనులు, ఏకోలు వెంకటయ్య, ఏకోలు శ్రీనివాసులు, కోలా రమేష్, యాదగిరి బాలు, ఏకోలు వెంకటేష్, ఏకోలు శ్రీనివాసులు, ఎల్లంపల్లి శీనయ్య, ఏకోలు అనంతయ్య పాల్గొన్నారు.

## సామాజిక సేవలో జయన్న సేవలు మరపురానివి





గుంతకల్లు ప్రతినిధి పల్లె రామాంజనేయులు జూలై 24 (శుభోదయం న్యూస్) : సమాజ సేవలోయువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ టి.జయన్న సేవలు మరపురానివని వక్తలు కొనియాడారు రజాపురం గురుకుల పాఠశాల కు మెగా ఫేరెంట్స్ టీచర్స్ మీటింగు కు ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా పాఠశాలకు స్పీకర్స్ బహూకరిస్తాను అని చెప్పారు.బుధవారం గురుకుల పాఠశాల ను సందర్శించి స్పీకర్స్ ను ప్రిన్సిపాల్ నాగజ్యోతి చేతులు మీదుగా అధ్యాపకులు విద్యార్థులు సమక్షంలో బహూకరించారు.ఇంత త్వరగా అడిగిన వెంటనే స్పీకర్స్ బహూకరించినందుకు ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు ఆనందం వ్యక్తం చేశారు.అనంతరం సంస్థ డైరెక్టర్ టి.జయన్న మాట్లాడుతూ యవత లో సామాజిక నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ నిరుద్యోగులకు, విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తూ ముందుకు వెళుతున్నామని అదేవిధంగా సామాజిక సేవా కార్యక్రమాలు విస్తృతంగా చేస్తున్నందుకు సేవారత్న పురస్కారంకూడా లభించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలే నాకు ప్రాణం ప్రమాదవశాత్తు గాయపడిన కార్యకర్తను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే వెంకట్రాంరెడ్డి




గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జులై 24 (శుభోదయం న్యూస్) : నా పార్టీ కార్యకర్తలే నా ప్రాణం వారికి ఏమైనా జరిగితే నా మనసు ఉండలేదు మాజీ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి పామిడి మండలం ఎద్దులపల్లి గ్రామానికి చెందిన వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు కురువ ఆంజనేయులు గాయపడి విషయం తెలుసుకొని వెంటనే ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించి తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

## నారాయణ కళాశాలలపై చర్యలు తీసుకోండి పిడిఎస్యు




గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూలై 24 (శుభోదయం న్యూస్): నారాయణ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని పిడిఎస్యు ఆధ్వర్యంలో బుధవారం ఆర్ ఐఓ కు వినతిపత్రం అందజేశారు పిడిఎస్యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆర్ ఐ ఓ ఆఫీస్ నందు ఆర్ ఐ ఓ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జి వీరేంద్ర ప్రసాద్ ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా నారాయణ కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడి దోపిడీకి గురి చేస్తూ విద్యార్థులను తల్లిదండ్రులను తీవ్ర ఇబ్బందుల పాలు చేస్తా ఉన్నాయి. మొదటి సంవత్సరం అడ్మిషన్ చేసుకునేటప్పుడు ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాలకు కలిపి ఒకే రకమైన ఫీజు ఉంటుందని చెప్పి విద్యార్థిని చేర్పించుకున్న తర్వాత మొదటి సంవత్సరం అయిపోగానే రెండో సంవత్సరం చదివే విద్యార్థులతో 60 శాతం అదనంగా ఫీజును వసూలు చేస్తున్నారు ఉదాహరణకి మొదటి సంవత్సరం 80000 ఫీజు ఉంటే రెండో సంవత్సరం వచ్చేసరికి 1,30,000 పైన ఫీజు కట్టమని ఒత్తిడి గురి చేస్తూ ఈ ఫీజు కడితేనే విద్యార్థిని మా కళాశాలలో చదవనీస్తాము లేకపోతే టిసి తీసుకొని వెళ్ళిపోండి అనే కోణంలో విద్యార్థుల తల్లిదండ్రులతో యాజమాన్యం చెప్పడం చాలా బాధాకరం. ఫీజు మాట్లాడిన తర్వాత నే పుస్తకాలు కొనాలి అది కచ్చితంగా మా వద్దే కొనాలి 15000 వేల రూపాయలు పెట్టి మావద్దే కొనాలని తీవ్ర ఒత్తిడి గురి చేస్తా ఉన్నారు. ఫీజు నియంత్రణ చట్టంప్రకారం మొదటి సంవత్సరం రెండో సంవత్సరం ఫీజుల మధ్య వ్యత్యాసం కేవలం 10 శాతం మాత్రమే ఉండాలి కానీ దానికి విరుద్ధంగా నారాయణ విద్యాసంస్థలు ఇలా తల్లిదండ్రులని విద్యార్థులని ఇబ్బందులకు గురి చేస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు వీటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని లేకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని మని తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బండారు శంకర్.జిల్లా నాయకులు ఉదయ్ ,ఆనంద్ రాజ్ పాల్గొనడం జరిగింది.

## బాలగంగాధర్ తిలక్ మరియు చంద్రశేఖర్ ఆజాద్ ల జయంతి వేడుకలు




నూజివీడు, శుభోదయం న్యూస్: ఏలూరు జిల్లా నూజివీడు మండలంలోని మద్దాయి కుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలగంగాధర్ తిలక్ మరియు చంద్రశేఖర్ ఆజాద్ ల జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. తిలక్ మరియు ఆజాద్ చిత్రపటాలకు ప్రధానోపాధ్యాయులు దారపురెడ్డి భాస్కరరావు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు హెచ్ఎం భాస్కర్ రావు మాట్లాడుతూ జాతీయ నాయకులు చేసిన పోరాటాలు, త్యాగాలను, నేటి తరం అర్థం చేసుకోవాలని మరియు వారి బాటను అనుసరించటం ద్వారా ఉన్నత స్థితికి ఎదగాలని సూచిస్తూ బాలగంగాధర్ తిలక్ భారత స్వతంత్ర ఉద్యమంలో ముఖ్యులైన లాల్, బాల్, పాల్, త్రయంలో ఒక్కరుగా, లోకమాన్యంగా బిరుదును పొంది స్వరాజ్యం నా జన్మ హక్కు అని నినదించి దాన్ని నేను సాధిస్తానని తెలిపారు మరొక దేశభక్తుడు చంద్రశేఖర్ ఆజాద్, భారతీయ స్వాతంత్ర ఉద్యమకారుడుగా బ్రిటిష్ వారిని గడగడలాడించిన వీరుడుగా చరిత్రలో నిలిచి ఉండిపోతారని సూచించారు ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు పాగోలు నాగేంద్ర రావు, జే పద్మ, బి జాన్సన్, టి టి భాస్కర్, యు శివ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న కండ్లేరు చెరువు కట్ట కు మరమ్మత్తులు చేపట్టాలి సిపిఐ డిమాండ్




యర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జి కాకర్ల కోటయ్య (శుభోదయం న్యూస్.) మండల కేంద్రమైన పుల్లలచెరువులో నెలకొన్న చిన్న కండ్లేరు చెరువుకు నిధులు కేటాయించి మరమ్మతులు చేపట్టాలని బుధవారం సిపిఐ పార్టీ బృందం మండల అధ్యక్షులు కందుల వెంకటయ్య. డిప్యూటీ తాసిల్దార్ పుల్లారెడ్డి వారికి మెమోరియల్ అందజేశారు . సిపిఐ సీనియర్ నాయకులు టి సి హెచ్ చెన్నయ్య మాట్లాడుతూ.. మూడు సంవత్సరాల క్రితం వర్షాలు కురిసిన సందర్భంలో చిన్న కండ్లేరు చెరువు కట్టకు గండిపడి వృధాగా నీరు పోవడం జరిగింది. అప్పటి ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే మంత్రివర్యులు చెరువుకట్టును పరిశీలించి తాత్కాలికంగా గండిని పూడ్చడం జరిగింది . ఇప్పటికీ సదరు గండి నుండి నీరు లీకేజీ జరుగుతున్నది అప్పటి మంత్రి నిధులు కేటాయించి మరమ్మతులు చేస్తామని రైతులకు వాగ్దానం నీటి మూటలుగా మిగిలినది. చెరువు కుడి. ఎడమ తూములు మరియు చెరువు కట్టపై ఉన్న చిల్లకంపలను తొలగించి. చెరువు కట్ట అభివృద్ధి పనులు చేయాలని ఆయన అన్నారు . ఈ సంవత్సరం రుతుపవనాలు విస్తారంగా ఉంటాయని శాస్త్రవేత్తలు ముందుగానే తెలియజేశారు దానివలన వర్షాలు వల్ల చెరువు నిండిన చో నీరు అంతా కూడా వృధా అవుతుందని దానివలన చేరువు కింద వ్యవసాయం చేసే భూమి కూడా పంట వేసిన నిరుపయోగంగా మారే ప్రమాదం ఉంది. చెరువు కింద వున్న ఆయకట్టు రైతులు ప్రభుత్వాలు మారిన చెరువును గాలికి వదిలేసారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు పరిధిలోకి చిన్న కండ్లేరు చెరువును తీసుకురావాలని ఓ పక్క రైతులు , తీగలేరు సాధన సమితి సభ్యులు పోరాటం చేస్తున్న ఈ చెరువును గుర్తించి నీటిపారుదల అధికారులు ప్రజా ప్రతినిధులు రైతుల పట్ల శ్రద్ధ వహించి నిధులు కేటాయించి శాశ్వతంగా గండిని పూర్తి పంట కాలువల కు మరమ్మతులు చేపట్టాలని ప్రభుత్వాన్ని సిపిఐ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె వి కృష్ణ గౌడ్ పుల్లలచెరువు సిపిఐ మండల కార్యదర్శి గురునాథం కంచర్ల గురవయ్య గౌడ్ లు పాల్గొన్నారు

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ విజ్ఞప్తి



కొనిజర్ల,జులై 23, రిపోర్టర్-నవీన్ (శుభోదయం న్యూస్): గత మూడు రోజులుగా నియోజకవర్గంలో కురుస్తున్న భారీ వర్షాలు, రాబోయే మూడు రోజుల్లో మరింత అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సంబంధిత అధికారులకు, సిబ్బందికి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. వర్షాల వల్ల ఎటువంటి ఆస్తి నష్టం, ప్రాణ నష్టం సంభవించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటికి రావద్దని కోరారు. ఏదైనా సమస్య తలెత్తితే తక్షణమే మండలంలోని ఎంపీడీవోను సంప్రదించాలని ప్రజలకు సూచించారు. పంచాయతీ కార్యదర్శుల ద్వారా ప్రజలను అప్రమత్తం చేసేందుకు, అవసరమైన చర్యలు తీసుకునేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు.

## సిఎం చిత్రపటానికి పాలాభిషేకం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఖాతాలో జమ అయిన మొదటి విడత సాయం



శుభోదయం న్యూస్, సంగెం: ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఖాతాలో మొదటి విడత లక్ష రూపాయలు జమ అయినందున చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. సంగెం, కుంటపల్లి గ్రామాలకు చెందిన లబ్ధిదారులు చెలకలపల్లి సుభద్ర -సూరయ్య, గరిగే రజిత- వేణు ప్రసాద్, రౌతు మౌనిక- అశోక్,ఖాతాలో జమ అయిన మొదటి విడత లక్ష రూపాయల సాయం. అదేవిధంగా, సంగెం మండలంలో 43 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఖాతాల్లో కూడా మొదటి విడత లక్ష రూపాయలు జమయినందున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డిచిత్రపటాలకు పాలాభిషేకం చేసి సంతోషాన్ని పంచుకున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు. ఈ కార్యక్రమంలో సంగెం మండల పార్టీ అధ్యక్షులు చోల్లేటి మాధవరెడ్డి, పరకాల నియోజకవర్గ అధికార ప్రతినిధి జనగాం రమేష్,సంగెం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపెల్లి రమేష్,కందకట్ల నరహరి, ఏనుమాముల మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరసింహ నాయక్, గుండేటి రాజుకుమార్, పులి సాంబయ్య,ఇందిరమ్మ కమిటీ మెంబర్ ఆగపాటి రామకృష్ణ, ఉండీల. మల్లిఖార్జున్, మునుకుంట్ల మోహన్,గుండేటి రాజేష్, కుంటపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు పెంతల ప్రతాప్ రెడ్డి, పోలబోయిన శ్రీనివాస్, మెట్టుపెల్లి బాబు,చెల్కలపెల్లి అనిరుద్, జున్న రాజమల్లు, వరదరాజు,రవి, ఏలీయా తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడలో ఘనంగా పోచారం భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలు



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం లో యువ నాయకులు మాజీ సభాపతి ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి తనయుడు పోచారం భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలు బాన్సువాడ నియోజకవర్గం వ్యాప్తంగా అభిమానులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు బాన్సువాడ నియోజకవర్గం లో ఏ కార్యకర్తకు ఆపద వచ్చిన నేనున్నాను అని ముందుకు వచ్చే భాస్కర్ రెడ్డి కి అభిమానులు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. నసుల్లాబాద్ మండల కేంద్రంలో ని పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో కేకులు కట్ చేసి పుస్తకాలు పంపిణీ చేశారు. అలాగే బీర్కూర్



మండల కేంద్రంలో యువ నాయకులు మియాపురం శశికాంత్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా హనుమాన్ మందిర్ లో ప్రత్యేక పూజలు చేసి భాస్కర్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని అలాగే అత్యున్నతమైన పదవులు అధిరోహించాలని ఆ భగవంతునికి అర్చన చేసి వేడుకున్నారు. అనంతరం నాయకులు కార్యకర్తల సమూహంలో గాంధీ చౌక్ లో భారీ కేక్ ని కట్ చేసి ఒకరినొకరు తినిపించుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బీర్కూరు మండలం కేంద్రం నుండి భారీ ఎత్తున యువకులు కార్యకర్తలు నాయకులు కలిసి బాన్సువాడ పట్టణంలోని భాస్కర్ రెడ్డి గారి స్వగృహంలో ఏర్పాటు చేసినటువంటి జన్మదిన వేడుకల సంబరాల్లో పాల్గొన్నారు. మియాపురం శశికాంత్ గజమాలతో భాస్కర్ రెడ్డిని సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బాన్సువాడ పట్టణ కేంద్రంలోని సోషల్ మీడియా ఇన్చార్జ్ సయ్యద్ ఇలియాస్ మరియు రాథోడ్ రాము,శ్రీనివాస్ జాదవ్ లు భారీ క్రేన్ సహాయం తో భారీ గజమాలను భాస్కర్ రెడ్డి కి వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కార్యకర్తల సమావేశం లో నసురుల్లాబాద్ మండల కేంద్రం కి చెందిన భాను ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యం లో భారీ కేకును భాస్కర్ రెడ్డి కట్ చేశారు. నసుల్లాబాద్ మండలానికి చెందిన పోచారం భాస్కర్ రెడ్డి వీరాభిమాని రాథోడ్ రాము తమవంతు సహాయం గా అనాథాశ్రమంలో అనాథ పిల్లలకు ఒక పూట భోజనాన్ని అందించారు. వందల మంది కార్యకర్తల ఆధ్వర్యంలో పోచారం భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకల సంబరాలు అంబరాన్ని ఉంటాయి. కార్యకర్తలు,నాయకులు,ప్రజాప్రతినిధులు,అభిమానులు,శ్రేయోభిలాషులు,కుటుంబ సభ్యుల మధ్య ఘనంగా నిజామాబాద్ జిల్లా మాజీ డీసీసీబీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోచారం భాస్కర్ రెడ్డి జన్మధిన వేడుకలు. బాన్సువాడ నివాసంలో ఉదయం భాస్కర్ రెడ్డి తన తండ్రి, రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి, తల్లి పుష్ప లకు పాదాభివందనం చేసి ఆశీస్సులు తీసుకున్నారు. పోచారం భాస్కర్ రెడ్డి గారికి రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ శ్రీ కాసుల బాలరాజు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అనంతరం బాన్సువాడ పట్టణంలోని తన నివాసం వద్ద అభిమానులు గజమాలతో సత్కరించి జన్మధిన శుభాకాంక్షలు తెలియజేశారు, అనంతరం బాన్సువాడ ప్రజాప్రతినిధులు, నాయకులు ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాన్సువాడ నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పోచారం అభిమానులు బాన్సువాడ లోని పోచారం నివాసానికి చేరుకొని శాలువాలతో, గజమాలలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పోచారం భాస్కర్ రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకొని రెడ్ క్రాస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పి.బి.ఆర్ అభిమానులు పాల్గొని రక్తదానం చేశారు ఈ సందర్భంగా వారికి పోచారం భాస్కర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## మహాలక్ష్మి పథకం - మహిళల గౌరవానికి మార్గదర్శి చారిత్రాత్మక నిర్ణయం



గోదావరిఖని టౌన్, రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్): 23.07.2025 నాటికి మహాలక్ష్మి పథకం ద్వారా 200 కోట్ల ఉచిత ప్రయాణం చేసి రూపాయలు 6680 కోట్ల ప్రయాణ చార్జీలను ఆదా చేసుకున్న రాష్ట్ర మహిళా మండలి అందరికీ రామగుండం నియోజకవర్గ మహిళలందరికీ హార్థిక శుభాకాంక్షలు తెలిపిన రామగుండం నియోజవర్గం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్. ఈరోజు రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ గోదావరిఖని బస్టాండ్ లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహా లక్ష్మి పథకం మహిళల గౌరవానికి, సమాజంలో సమాన హక్కులకు మార్గదర్శకంగా నిలుస్తోందని అన్నారు.




తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి మరియు ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క ఐటి శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో రామగుండం నియోజక వర్గం అభివృద్ధి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో పెట్టి చూపిస్తాం. ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు.ఈ చారిత్రాత్మక పథకం ద్వారా లక్షలాది మహిళలకు ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించడం ద్వారా వారి ఆర్థిక భాద్యతలను తగ్గించడమే కాకుండా, వారి ఆత్మవిశ్వాసం, స్వేచ్ఛకు బలమైన దిశను అందించినట్లు పేర్కొన్నారు. ఇది కేవలం ప్రయాణం మాత్రమే కాకుండా మహిళల జీవితంలో మార్పు తీసుకువచ్చే ఉద్యమంగా మారిందని కొనియాడారు. దేశానికి ఆదర్శంగా నిలుస్తున్న ఈ పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్న తెలంగాణ ఆర్టీసీ సిబ్బందికి హృదయ పూర్వక అభినందనలు తెలిపారు. ప్రజల రవాణా అవసరాల్ని అందరికీ సమానంగా అందిస్తూ, సమాజాన్ని ముందుకు నడిపించే సంకల్పానికి ఆర్టీసీ నిలబడి ఉందన్నారు. మహా లక్ష్మి పథకం అమలులో 200 కోట్ల ఉచిత మహిళా ప్రయాణాలు పూర్తయిన సందర్భంగా, ఈ సందర్భంగా ఆర్టీసీ లో అత్యుత్తమ సేవలు అందించిన కార్మికులను ప్రత్యేకంగా సన్మానించడం జరిగింది. మహిళల జీవితాల్లో వెలుగులు నింపే ఈ పథకం కొనసాగింపు కోసం అందరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని డిపో మేనేజర్ ఆర్టీసీ అధికారులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు ప్రజలు తదితరులు ఉన్నారు.

## పెద్దపల్లి ఐ ఎన్ టీ యు సి జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాచకొండ కోటేశ్వర్లు నియామకం



గోదావరిఖని టౌన్, రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్): పెద్దపల్లి ఐ ఎన్ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాచకొండ కొటేశ్వర్లు నియామకం. ఈ నియామక పత్రాన్ని రాష్ట్ర కార్మిక మరియు గనుల శాఖ మాత్యులు వివేక్ వెంకటస్వామి గారి చేతుల మీదుగా తీసుకోవడం జరిగింది. ఈ నియామకానికి సహకరించిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కి, ఐఎన్టీయూసీ ఆల్ ఇండియా సీనియర్ సెక్రటరీ బాబర్ సలీం పాషా గారికీ, ఐఎన్టీయూసీ రెండు తెలుగు రాష్ట్రాల కేంద్ర కమిటీ కార్యదర్శి గుమ్మడి కుమారస్వామి కి జిల్లా అధ్యక్షులు భూమాల చందర్, మాజీ కార్పొరేటర్స్ దుబాసి మల్లేష్, కల్వల సంజీవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం మధు, నర్సింగ్ దొర, మగ్గిడి దీపక్,జావిద్,ఎరుకల కిషోర్, శ్రావణ్ కు రాచకొండ కొటేశ్వర్లు కృతజ్ఞతలు తెలియజేశారు.

# బొంతపల్లి లో అమ్మవారి తొట్టెల ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న చిమ్ముల గోవర్ధన్ రెడ్డి



గుమ్మడిదల : (శుభోదయం న్యూస్) : సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని బొంతపల్లి గ్రామంలో మంగళవారం రాత్రి బోనాల పండుగ సందర్భంగా భక్తిశ్రద్ధలతో తొట్టెల



ఊరేగింపు కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని యువకులు, మహిళలు, చిన్నాపెద్దలతో కలిసి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, "సంప్రదాయాలు, సంస్కృతిని పూజల రూపంలో కొనసాగించటం అనేది ప్రజల నిబద్ధతకు నిదర్శనం. వర్షాలు కురిసి రైతులకు మేలు జరగాలని, ప్రతి ఇంట్లో ఆనందం వెల్లివిరియాలని అమ్మవారిని ప్రార్థించారు" . ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు శ్రీనివాస్ రెడ్డి, నాగేందర్ గౌడ్, నాయకులు సంజీవరెడ్డి, శంకర్ యాదవ్, దేవేందర్ రెడ్డి, కుమార్ గౌడ్,రమేష్, మడపతిగణేష్, హుస్సేన్, చక్రపాణి, వినోద్ గౌడ్, నాగేష్ గౌడ్, అశోక్ గౌడ్, నరసింహ, ఎల్లేష్, గ్యారల మల్లేష్, నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన చిమ్ముల గోవర్ధన్ రెడ్డి



గుమ్మడిదల : (శుభోదయం న్యూస్) : సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలంలోని మంబాపూర్ గ్రామానికి చెందిన కంజర్ల సుదర్శన్, రోడ్డు ప్రమాదంలో, నీరుడి శ్రీనివాస్ అనారోగ్యంతో మరణించారు. ఈ



విషాదకర సమయంలో వారి కుటుంబాలను పరామర్శించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సి.జి.ఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, ఈ దుఃఖాన్ని తట్టుకోగలిగే ధైర్యాన్ని దేవుడు ఇవ్వాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు గోవర్ధన్ రెడ్డిని కలిసి వారి సమస్యలు వినిపించారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని, వారి కుటుంబాలకు అవసరమైన సహాయం అందించేందుకు ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్, నాయకులు ప్రకాష్, దయానంద్, లక్ష్మణ్, రాజు, వీరయ్య, వీరేష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరించిన
# ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి




పటాన్చెరు : పటాన్చెరు వీరశైవ లింగాయత్ సమాజం పటాన్చెరు ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం విశ్వశాంతి కై పటాన్చెరు నుండి బొంతపల్లి వీరభద్ర స్వామి ఆలయం వరకు నిర్వహించే 18వ మహా పాదయాత్ర పోస్టర్ ను బుధవారం సాయంత్రం పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆవిష్కరించారు. విశ్వశాంతికై 18 సంవత్సరాలగా పాదయాత్ర నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో ముందుకు కొనసాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీభ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి.

## బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి స్వామివారిని దర్శించుకున్న కార్పొరేటర్ ముద్ద.



స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, జూలై 23: శ్రీభ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ అన్నారు.



బుధవారం శ్రీభ్రమరాంబిక మల్లికార్జున స్వామిని, బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి, ప్రత్యేక పూజలు నిర్వహించిన దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రె జంగయ్య, ముద్దం సాయిబాబా యాదవ్, మన్నే వెంకట్ యాదవ్, శేఖర్ యాదవ్, పెంటయ్య, పెయ్యాల మాధవరావు యాదవ్ లు స్వామివారిని దర్శించుకున్నారు .

# గత 12 ఏళ్లుగా ఆషాడ మాసంలో అమ్మవార్లకు 11 బోనాలు: రామారావు.

గ్రామ దేవతలు ప్రజలందరినీ చల్లగా చూడాలని బోనాలు.

సోషల్ వర్కర్ రామారావు ను అభినందిస్తున్న స్థానికులు.





స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, జూలై 23: ప్రతి సంవత్సరం ఆషాడ మాసం 4వ మంగళవారం తమ ఇంటి నుండి బోయిన్ పల్లి లోని పలు ఆలయాలలో 11 బోనాలను గ్రామదేవతలకు సమర్పిస్తామని సోషల్ వర్కర్ రామారావు తెలిపారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ.... ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, పాడి పంటలతో గొడు గోదా బాగుండాలని అమ్మవారికి నిండుకుండ బోనంతో సాకా పెట్టి కొలుస్తామని తెలిపారు. గత 12 ఏళ్లుగా ఆనవాయితీగా ఎల్లమ్మ, పోచమ్మ, మైసమ్మ, నల్లపోచమ్మ, ఏడుగుళ్ళ దుర్గమ్మ, ముత్యాలమ్మ, పోచమ్మ, శ్రీ మాతా రేణుక ఎల్లమ్మ, శ్రీదేవి పోచమ్మ, అమ్మవార్లకు బోనాలను ఘనంగా సమర్పిస్తున్నామని తెలిపారు. శ్రీ మాత రేణుక ఎల్లమ్మ ఆలయ కమిటీ సభ్యులు విజయకుమార్ మాట్లాడుతూ... రామారావు కుటుంబం గత 12 ఏళ్ల నుంచి వివిధ ఆలయాలలో బోనాల పండుగ సందర్భంగా అమ్మవార్లకు బోనం సమర్పిస్తారని తెలిపారు. వారి ఇకముందు కూడా మరెన్నో కార్యక్రమాలను చేయాలని పేర్కొన్నారు. శివసత్తులు సువర్ణ, సాయి, ఒగ్గు కళాకారుల మధ్యన అమ్మవార్లకు బోనం నైవేద్యం సమర్పించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మహేందర్, రాజేందర్, కుమార్, సోను, ఆనంద్, హనుమంతరావు, సువర్ణ, సుగుణ, కవితా, మధుకర్ రావు భవాని, లక్ష్మీ, సత్యమ్మ, జ్యోతి బంగారు లక్ష్మి, అక్షయ, అక్షిత, శ్రీ మాతా రేణుకా ఎల్లమ్మ దేవాలయం కమిటి దయానంద్, విజయ్ కుమార్, కాంత్, రాజు, వాసు దేవ్, శ్రావణ్ కుమార్, మహేందర్, రాజశేఖర్, సాయి కుమార్, బస్తి మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 1 కోటి 36 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు.

## పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) జులై - 23 : సుల్తానాబాద్ మండలం రామునిపల్లి, కనుకుల. మంచరామి గ్రామాల్లో బుధవారం రోజున సీసీ రోడ్లు, డ్రైనేజీలు. నూతన గ్రామ పంచాయతీ భవనం అలాగే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసి అనంతరం ఆయా గ్రామాలకు సంబంధించిన ఇందిరమ్మ లబ్ధిదారులకు పట్టాలను అందజేసిన . పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో పేదలను పట్టించుకోకుండా ఇండ్లు మంజూరు చేయలేదని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు దశలవారీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్టు చెప్పారు. ఇందులో భాగంగానే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నట్టు చెప్పారు. అర్హులైన అందరికీ ఇండ్లను మంజూరు చేస్తామని, మలిదశలోనూ అర్హులైన వారిని గుర్తించి ఇండ్లు ఇప్పిస్తామన్నారు. రెండు లక్షల రూపాయల రుణమాఫీ, తిరిగి రుణ సదుపాయం, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సదుపాయానికి రూ. 10 లక్షలకు పెంపు, కటింగులు లేకుండా వడ్ల కొనుగోల్లు, సన్న వడ్లకు రూ. 500ల చొప్పున బోనస్, కొత్త రేషన్ కార్డులు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి అందజేస్తున్నట్టు చెప్పారు. సంవత్సరంన్నర కాలంలోనే ఇన్ని సంక్షేమ పథకాలను చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అలాగే గ్రామాల్లో అనేక అభివృద్ధి పథకాలను, రోడ్లు, డ్రైనేజీలు రవాణా వంటి మౌలిక సదుపాయాలను చేపట్టడం జరుగుతుందన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత ముందుకు తీసుకువెళ్లే వీలుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నిలబెట్టే అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ దివ్య దర్శన్, ప్రభుత్వ అధికారులు మరియు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,మార్కెట్ చైర్మన్ మినిపల ప్రకాష్ రావు, మండల పార్టీ అధ్యక్షులు చిలుక సతీష్, పన్నాల రాములు, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు మహిళలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్ల పేరుతో కపట నాటకం.

## బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి.



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) జులై - 23 : బిసి రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కపట నాటకాన్ని ప్రజలు గమనిస్తున్నారని బిజెపి పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి అన్నారు. పెద్దకల్వలకు చెందిన కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు పయ్యావుల శ్రీనివాస్, మానుక శ్రీనివాసుతో పాటు



పలువురు నాయకులు ఆ పార్టీలకు రాజీనామా చేసి బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి ఆద్వర్యంలో బిజెపిలో చేరారు. కాషాయ కండువాకప్పిన గుజ్జుల వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణా కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత నెలకొందని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక ఆపసోపాలు పడుతోందని విమర్శించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు కేవలం ప్రకటనలకే పరిమితమవుతున్నారని, గ్రామాల్లో తిరగలేని పరిస్థితి వారికి నెలకొందని ఎద్దేవా చేశారు. ప్రజావ్యతిరేకతను మూటగట్టుకున్న కాంగ్రెస్ పార్టీకి నూకలు చెల్లినట్లేనేని, కాంగ్రెసు నాయకులు ఇక రోజులు లెక్కబెట్టుకోవాల్సిందేనని గుజ్జుల స్పష్టం చేశారు. పెద్దపల్లిలో ఈసారి జరగబోయే ఎన్నికల్లో అత్యధిక ఎంపిటీసి, జడ్పిటీసీ, కౌన్సిలర్లను గెలిపించుకొని తమ సత్తా చాటుతామని, కార్యకర్తలకు అండగా ఉండి విజయతీరాలకు చేరుస్తానని గుజ్జుల కార్యకర్తలకు భరోస కల్పించారు. రాబోయే స్థానిక, మునిసిపల్ ఎన్నికల్లో బిజెపి విజయం సాధించబోతోందని, బిజెపి అభ్యర్థులను గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. అనంతరం పార్టీలో చేరిన కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, దేశంకోసం నిస్వార్థంగా పనిచేస్తున్న ప్రధాని నరేంద్రమోదీ విధానాలతో ప్రభావితమయ్యమని పేర్కొన్న ఆయన, భవిశ్యత్తులో దేశంకోసం, ధర్మంకొసం పనిచేస్తామని స్పష్టం చేశారు. పార్టీలో చేరిన వారిలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన పెగడ మల్లేష్, భూషనవేన శ్రీనివాస్, నాంసాని రాజ్ కుమార్, బొల్లం అంజయ్య, నెత్తెట్ల రాజు, బత్తుల రాజకుమార్, అరికే అరవింద్, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పర్స సమ్మయ్య, పల్లె సదానందం, పర్స శంకర్, ఒడ్నాల లక్ష్మయ్య, నాంసాని తిరుపతి, పయ్యావుల సమ్మయ్య, నాంసాని రాములు తదితరులు పాల్గొన్నారు.

# అభిమానుల మధ్య ఘనంగా మల్లెం అశోక్ జన్మదిన వేడుకలు



తనకల్లు ,రిపోర్టర్ రవీంద్ర (శుభోదయం న్యూస్) : తనకల్లు మండలం కుక్కని క్రాస్ లో బుధవారం మల్లెం అశోక్ జన్మదిన వేడుకలను అభిమానుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. అశోక్ మంచి మనిషిగా పార్టీలో అనేక రకాల సేవలను చేస్తూ వాల్మీకి ప్రయోజనాల కోసం తన వంతు సహాయంగా ఎన్నో కార్యక్రమాలు చేశారు . పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి అశోక్ పేరుపేరునా అభినందనలు తెలియజేశారు.

# బాలసముద్రం లో నీడ్ అసెస్మెంట్ సర్వే



తనకల్లు , మండల రిపోర్టర్ రవీంద్ర (శుభోదయం న్యూస్) : తనకల్లు మండలం బాలసముద్రం గ్రామ సచివాలయం నందు జీరో పావర్టీ 4 విధానం నందు అర్హత గల బంగారు కుటుంబాలను గుర్తించడం మరియు గుర్తించిన కుటుంబాలకు యొక్క అవసరాలను తెలుసుకొనుట కొరకు నీడ్ అసెస్మెంట్ సర్వే చేయుటపై గ్రామ సర్పంచ్ శ్రీమతి జయమ్మ అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభ నందు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె. రామా నాయక్ గ్రామ సభ నందు పాల్గొని తమ విలువైన సూచనలు అందించడం జరిగింది. ఈ గ్రామ సభ నందు పంచాయతీ కార్యదర్శి, గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు ప్రజలు పాల్గొనడం జరిగింది.

## బహుజన సమాజ్ పార్టీ డక్కిలి మండల
# నూతన కమిటీ ఎన్నిక



వెంకటగిరి నియోజకవర్గం ఇంచార్జ్ వీసీ సుబ్బరాయుడు శుభోదయం న్యూస్ : తిరుపతి జిల్లా డక్కిలి మండలం కేంద్రంలో బుధవారం డక్కిలి ఫారెస్ట్ గెస్ట్ హౌస్ పక్కన సంగనపల్లి సెంటర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం నూతన కమిటీకి ఆమోదం తెలిపారు.. నూతన కమిటీ డక్కిలి మండల సభ్యులు. బివిఎఫ్ కుదిపిగుంట వెంకటేశ్వర్లు. ఇంచార్జ్ శోకశంకర్. ఇంచార్జ్ మల్లారపు పెంచలయ్య. అధ్యక్షులు రావూరు పెంచలయ్య. ఉపాధ్యక్షులు డబ్బా బాల గురవయ్య. ప్రధానకార్యదర్శి కుమారి సాయి.కార్యదర్శి అంకుపల్లి చిన్న. ఆర్గనైజింగ్ సెక్రటరీ అంకుపల్లి శివ. తిరుపతి జిల్లా వెంకటగిరి నియోజకవర్గ కమిటీ. జిల్లా కమిటీ అధ్యక్షులు పేరాల జై చంద్ర. వెంకటగిరి నియోజకవర్గ ఇంచార్జ్ జోరేపల్లి వెంకటేశ్వర్లు. సుధాకర్. కె షర్మిల.భాస్కర్ గౌడ్. సూళ్లూరుపేట నియోజకవర్గం అధ్యక్షులు ఆదయ్య. మల్లికార్జున్ జిల్లా మరియు నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# లబ్ధిదారుల ఎంపికలో అక్రమాలు : వికలాంగుల సంఘం

డ్):నాగర్ కర్నూలు జిల్లాలో వికలాంగుల పరికరాల ఎంపికలు లబ్ధిదారులను నిబంధనలు పక్కనపెట్టి ఎంపిక చేశారని వికలాంగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో మొత్తం 290 కి పైగా వికలాంగులు సహాయ పరికరాల కోసం ఇంటర్నెట్లో దరఖాస్తు చేసుకోగా 209 పరికరాలు మంజూరు అయ్యాయి. వీటికి లబ్ధిదారులను జిల్లా అధికారుల బృందం పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక చేయాలి. లబ్ధిదారుల జాబితా బహిరంగంగా ప్రదర్శించాలి. పత్రికా ప్రకటనలు ఇవ్వాలి. ఇవేవీ చేయకుండా అత్యంత రహస్యంగా లబ్ధిదారులను ఎంపిక చేసి పరికరాలను అందజేశారు. అధికారులు ఇలా చేయడం చట్టవిరుద్ధం. దీనివల్ల అసలైన వికలాంగులకు తీవ్ర నష్టం జరిగింది. అధికారులు తిరిగి చట్టబద్ధంగా లబ్ధిదారులను ఎంపీటీసీ అర్హులైన వికలాంగులకు మాత్రమే పరికరాలు ఇవ్వాలని వికలాంగుల సంఘం తరఫున డిమాండ్ చేస్తున్నాం. రెండు మూడు రోజుల్లో అక్రమాలు సరి చేయకపోతే జిల్లా వికలాంగుల కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని ఎన్.పిఆర్డి వికలాంగుల సంఘం జిల్లా నాయకుడు కోట్ల గౌతమ్ బుధవారం హెచ్చరించారు.

# మహిళా సాధికారత కోసం మహాలక్ష్మి పథకం

## శ్రీనివాస్ నాయుడు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం మహిళా సాధికారత సాధించుటకు సాయపడుతుందని యాదగిరిగుట్ట అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్ నాయుడు అన్నారు. బుధవారం యాదగిరిగుట్ట డిపో లో జరిగిన "మహాలక్ష్మి పథకం" సమీక్షా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 9, 2023 రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు సంక్షేమ పథకాల్లో ఒకటైన " మహాలక్ష్మి ( మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం) పథకం" ఈనాటికి రెండు వందల కోట్ల మహిళా ప్రయాణికులకు ఉపయోగపడిందని ఆయన అన్నారు.ఈ సంక్షేమ పథకాన్ని మహిళలు వినియోగించుకొని, సుమారు 6680 కోట్ల రూపాయల ప్రయాణ ఛార్జీలను ఆదా చేసుకున్నారని ఆయన అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. అలాగే ప్రతిరోజూ ఆర్టీసీ బస్సులలో ప్రయాణించే మహిళలను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పావని, యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో మేనేజర్ సి.ఎచ్ మురళీ కృష్ణ, అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్, గ్యారేజ్ ఇంచార్జీ హనుమా నాయక్, ఆర్టీసీ సిబ్బంది ముత్యాలు, మనోజ్ కుమార్, ఆర్టీసీ ఉద్యోగులు, మరియు యాదగిరిగుట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# నగరాన్ని కమ్మేసిన ముసురు.. రాత్రి నుంచి దంచికొడుతున్న వర్షం

కమ్మేశాయి. గత మూడు రోజులుగా విస్తారంగా వర్షాలు పడుతున్న విషయం తెలిసిందే. అయితే నిన్న సాయంత్రం నుంచి నగరాన్ని వర్షం మబ్బులు కమ్మేశాయి. దీంతో రాత్రి నుంచి నగర వ్యాప్తంగా మోస్తారు వర్షం (బ్రాట్ బ్రౌట్ రెయిన్) కురుస్తుంది. బుధవారం తెల్లవారుజామున కూడా ఈ వర్షం కొనసాగుతుండటంతో చల్లని వాతావరణం నెలకొంది. దీంతో ఉదయాన్నే ఉద్యోగాలకు వెళ్లేవారు ఇబ్బందులకు గురవుతున్నారు. అయితే ముందస్తుగానే అప్రమత్తం అయిన జీహెచ్ఎంసీ, హైడ్రా సిబ్బంది ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకుంటున్నారు. దీంతో లోతట్టు ప్రాంతాలలో ఎక్కడ నీరు నిలువకుండా సాఫీగా సాగుతున్నట్లు తెలుస్తుంది. ఇదిలా ఉంటే తెలంగాణలోని ఆరు జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

## ఆ దేశాన్ని చూస్తుంటే అసూయ వేస్తుంది : చంద్రబాబు



విజయవాడ : ఎడారి నుంచి స్వర్గాన్ని సృష్టించిన దేశం దుబాయ్ అని.. ఆ దేశాన్ని చూస్తుంటే తనకు అసూయ వేస్తుందని ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. బుధవారం విజయవాడలో నిర్వహించిన ఇన్వెస్టోపియా గ్లోబల్ ఏపి సదస్సుకు ముఖ్య అతిథిగా సిఎం చంద్రబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ దుబాయ్ లో ఎడారి ప్రాంతాలు, బీచ్‌లు పర్యాటకులకు ఆహ్లాదకర అనుభూతిని కలిగిస్తాయన్నారు. యూఏఈ అభివృద్ధిలో భారత్ భాగస్వామ్యం ఉండటం సంతోషకరమన్నారు. సంక్షోభాలను అవకాశాలుగా మలచుకుంటేనే అభివృద్ధి సాధ్యం అని చెప్పారు. యూఏఈతో భారత్‌కు మంచి సంబంధాలు ఉన్నాయన్నారు. అక్కడి జనాభాలో 40 శాతం మంది భారతీయులేనని చంద్రబాబు హర్షాన్ని వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇన్వెస్టోపియా గ్లోబల్- ఏపి పేరిట ఏర్పాటు చేసిన ప్రత్యేక సదస్సు విజయవాడలో ఈరోజు ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యింది. ఈ సదస్సును ఇన్వెస్ట్ ఇండియా, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ సంయుక్తంగా నిర్వహించాయి. ఈ సదస్సులో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ కి చెందిన వివిధ ప్రముఖ సంస్థల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు. యూఏఈ మంత్రులు, సీఎండీలు, సీఈఓలు, ఇతర పారిశ్రామిక ప్రముఖులు ఈ మీటింగ్ కు విచ్చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని పెట్టుబడి అవకాశాలు, ఆర్థికాభివృద్ధికి సంబంధించిన అంశాలపై ముఖ్యంగా చర్చించే అవకాశం ఉంది. అయితే నాలుగు అంశాలపై కీలక చర్చ జరగనుంది. భారత్-యూఏఈ ఆర్థిక సంబంధాలు బలోపేతంపై ప్రధానంగా చర్చ జరగనుంది. పెట్టుబడులకు ముఖ ద్వారంగా రాష్ట్రం అనే అంశంపై మొదట చర్చ జరగనుంది. ఈ సమావేశంలో ఇన్వెస్టోపియా సీఈఓ డాక్టర్ జీన్ ఫేర్స్.. సీఐఐ వైస్ ప్రెసిడెంట్, భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సహ వ్యవస్థాపకురాలు, ఎండీ డాక్టర్ సుచిత్ర కె.ఎల్ల పాల్గొన్నారు.

## మల్కాజ్‌గిరిలో ఇద్దరు కాంగ్రెస్ గూండాలకు బుద్ధి చెప్తాం



**హైదరాబాద్, :** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు బీఆర్ఎస్‌కు ప్రీ ఫైనల్స్ లాంటివి..అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో వికారాబాద్ నియోజకవర్గ పరిధిలోని వివిధ పార్టీల నుంచి నేతలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు బీఆర్ఎస్ పార్టీకి మలుపు..అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. లోకల్ బాడీ ఎన్నికలు బీఆర్ఎస్‌కు ప్రీ ఫైనల్స్ లాంటివి. బీఆర్ఎస్ కార్యకర్తలు ఎన్నికలకు సన్నద్ధం కావాలి. మళ్ళీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలంటే..స్థానిక సంస్థల ఎన్నికలు కీలకం. లోకల్ బాడీ ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దు. పోటీచేసే అభ్యర్థులపై స్థానిక బీఆర్ఎస్ నేతలు ఏకాభిప్రాయానికి రావాలి. పార్టీ పరంగా ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా కొట్లాడుతాం. అభ్యర్థులకు అండగా ఉంటాం. ఇంటింటికి తిరిగి బీఆర్ఎస్ క్యాడర్.. కాంగ్రెస్ హామీలు, మోసాలు చెప్పాలి. కాంగ్రెస్‌కు కర్రు కాల్చి వాత పెట్టకుంటే భవిష్యత్తులో మళ్ళీ నష్టపోతాం...అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. రేషన్ కార్డులు ఇవ్వటం గొప్ప పని కాదు, అది ప్రభుత్వం బాధ్యత. బీఆర్ఎస్ హయాంలో ఆరున్నర లక్షల రేషన్ కార్డులు ఇచ్చాం. మల్కాజిగిరిలో ఇద్దరు కాంగ్రెస్ గుండాలు ప్రవర్తనకు బుద్ధి చెప్తాం. లోకల్ బాడీ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేస్తే.. కాంగ్రెస్ గూండాలు లైన్‌లోకి వస్తారు. ఆరిపోయే దీపానికి వెలుగు ఎక్కువ అన్నట్లు .. రేవంత్ రెడ్డికి లొల్లి ఎక్కువ. ఆరు గ్యారంటీల్లో..మూడు మోసాలను ప్రజలకు వివరించాలి. ఒక్కో ముసలమ్మకు రేవంత్ ప్రభుత్వం 40వేల బాకీ ఉంది. పాలిచ్చే బర్రెను కాదని.. ఎగిరి తన్నే దున్నపోతును తెచ్చుకున్నామని ప్రజలు భావిస్తున్నారు. నాట్లు అప్పుడు కాకుండా.. ఓట్లు అప్పుడు రైతుబంధు వేసి సంబురాలు చేసుకోమంటున్నాడు. ప్రభుత్వాన్ని నడిపే సమర్థత లేక.. రేవంత్ రెడ్డి కేసీఆర్ పై పడి ఏడుస్తున్నాడు. ఎవరు గాడిదో.. ఎవరు గుర్రమో ప్రజలకు అర్థమైంది. మళ్ళీ అధికారంలోకి వచ్చాక.. ప్రభుత్వానికి పార్టీకి సమ న్యాయం చేస్తాం...అని కేటీఆర్ పేర్కొన్నారు.

## తెలంగాణ బీజేపీ పేరుతో నకిలీ ఫేస్‌బుక్ ఖాతా..

### శ్రేణుల్లో గందరగోళం..!



**హైదరాబాద్, :** తెలంగాణ బీజేపీ పేరుతో గుర్తు తెలియని వ్యక్తులు నకిలీ ఫేస్‌బుక్ ఖాతాను సృష్టించారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, సెంట్రల్ జోన్, సైబర్ వింగ్‌కు ఫిర్యాదు చేశారు. ఈ నకిలీ ఖాతాలో అభ్యంతరకరమైన, తప్పుడు కథనాలను పోస్ట్ చేస్తున్నారని.. ఇది భారతీయ జనతా పార్టీ శ్రేణులలో గందరగోళం, విభేదాలకు కారణమవుతోందని ఫిర్యాదులో పేర్కొన్నారు. తన అసలు ఫేస్‌బుక్ ఖాతా గతంలో హ్యాక్ చేశారని.. దీనిపై ఇప్పటికే ఫేస్‌బుక్ అధికారులకు ఫిర్యాదు చేశానని తెలిపారు. ప్రస్తుతం ఆ ఖాతా పనిచేయడం లేదని.. తనకు వేరే ఫేస్‌బుక్ ఖాతా లేదని నూతన అధ్యక్షుడు వెల్లడించారు. నకిలీ ఫేస్‌బుక్ ఖాతా పార్టీ నాయకులలో, తమలో, పార్టీ కార్యకర్తలలో విభేదాలు సృష్టించడానికి సృష్టించారన్నారు. ఇది ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం కింద తీవ్రమైన నేరమని.. పార్టీకి కూడా తీవ్ర ఆందోళన కలిగించే విషయమన్నారు. ఈ నకిలీ ఫేస్‌బుక్ ఖాతాను ఎవరు సృష్టించారో క్షుణ్ణంగా దర్యాప్తు చేసి, చట్టం ప్రకారం చర్య తీసుకోవాలని కోరారు. తమకు, తమ పార్టీకి మరింత నష్టం జరగకుండా తక్షణమే చర్య తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## యూకేలో బాధిత కుటుంబాలకు రెండు తప్పుడు మృతదేహాలు..

**న్యూఢిల్లీ,:** ఎయిర్ ఇండియా ప్రమాదంలో మరణించిన యూకే జాతీయులకు సంబంధించిన ఓ వార్త సంచలనంగా మారింది. బాధిత కుటుంబాలకు రెండు మృతదేహాలు తప్పుగా పంపించినట్లు బాధిత కుటుంబాల న్యాయవాది తెలిపారు. ప్రమాదంలో మరణించిన ప్రయాణికులు మృతదేహాలకు తిరిగి డీఎన్ఏ టెస్ట్ నిర్వహించడగా, కనీసం రెండు శవ పేటికల్లో వ్యత్యాసాలు వెల్లడయినట్లు ఆరోపించారు. ఈ రెండు మృతదేహాల అవశేషాలు బాధిత కుటుంబాలతో సరిపోలలేదని తెలుస్తోంది. అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా ప్రమాదంలో మరణించిన కుటుంబాల తరుపున వాదించే న్యాయవాది జేమ్స్ హేలీ చెబుతున్న దాని ప్రకారం.. జూన్ 12న అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా AI171 కూలిపోయిన తర్వాత 12 నుండి 13 సెట్ల మానవ అవశేషాలను యునైటెడ్ కింగ్‌డమ్‌కు వచ్చాయని, వీటిలో డీఎన్ఏ విశ్లేషణ తర్వాత బాధిత కుటుంబాలకు వచ్చిన అవశేషాలు వారికి సంబంధించినవి కావని చెప్పారు. డీఎన్ఏ నమూనాలను ఎయిర్ ఇండియా కాకుండా అహ్మదాబాద్‌లోని ప్రభుత్వ సివిల్ ఆస్పత్రి నిర్వహించింది. గుర్తింపు ప్రక్రియా, మృతదేహాలను అప్పగించడంలో ఎయిర్ ఇండియాకు ప్రమేయం లేదు. మృతదేహాల అవశేషాలను మోసుకెళ్లే శవపేటికలను అంతర్జాతీయ అత్యవసర సేవ సంస్థ అయిన కెన్యాన్ ద్వారా ఎయిర్ ఇండియా కార్గో ద్వారా యూకేకు పంపారు. ఈ విషయంపై ఎయిర్ ఇండియా దర్యాప్తు చేస్తున్నట్లు అంగీకరించింది. అయితే, ఆరోపించిన మృతదేహాల గురించి అధికారిక ధ్రువీకరణ జారీ చేయలేదు. జూన్ 12న అహ్మదాబాద్ ఎయిర్ పోర్టు నుంచి లండన్ గాట్విక్‌కు వెళ్తున్న విమానం క్షణాల్లోనే కుప్పకూలింది. ఈ ప్రమాదంలో విమానంలోని ఒక్కరు మినహా మొత్తం మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రమాద సమయంలో విమానంలో మొత్తం 242 మంది ఉన్నారు. ఇందులో 53 మంది బ్రిటిష్ పౌరులు. చనిపోయిన బ్రిటిష్ పౌరుల్లో అనేక మంది అంత్యక్రియలు భారత్ లోనే జరిగాయి. 12 మృతదేహాలను యూకేకు పంపారు.

# మెదడుకు కాస్త... బ్రేక్ ఇవ్వండి

### అదేపనిగా పని చేస్తుంటే 'మానసిక అలసట'
### అవసరాన్ని వదిలి, అనవసరం వైపు దృష్టి
### 'జర్నల్ ఆఫ్ న్యూరోసైన్స్'లో వెల్లడి

గంటల తరబడి కూర్చొని చేసే పని వల్ల కూడా అలసిపోతాం. ఈ అలసటనే వైద్య పరిభాషలో 'కాగ్నటివ్ ఫెటీగ్' (మానసిక అలసట) అంటారు. ఇలాంటి అలసట.. ఉపయోగకరమైన పనులకన్నా.. అంతగా ప్రయోజనం లేని సులభమైన పనులను ఎంచుకునేలా మన మెదడును ప్రభావితం చేస్తుందని తాజా అధ్యయనంలో వెల్లడయ్యింది. దైనందిన నిర్ణయాలను నిష్ప్రయోజనమైన పనుల వైపు దారి మళ్లించే ఈ మానసిక అలసటను.. సుదీర్ఘమైన పనులు చేసేటప్పుడు విరామాలు తీసుకోవటం ద్వారా నివారించవచ్చని పరిశోధకులు చెబుతున్నారు. ఆఫీసు నుంచో లేదా బయట పని పూర్తిచేసుకునో ఇంటికి వచ్చాక.. అందరూ చేసేది కుర్చీలోనో మంచం మీదనో కాసేపు అలా నడుం వాల్చడం. అలాంటప్పుడు మరో ముఖ్యమైన పని చేయాలన్నా ఆలోచిస్తాం. కానీ, ఫోన్‌లో ఏవైనా సరదా అంశాలు లేదా టీవీలో ఏదైనా ప్రోగ్రామో చూడటం మాత్రం మనకు కష్టంగా అనిపించదు. 'జర్నల్ ఆఫ్ న్యూరోసైన్స్'లో తాజాగా అచ్చయిన అధ్యయన వివరాలను బట్టి - తక్కువ ప్రయోజనాలను అందిస్తున్నవే అయినప్పటికీ, మనం ఇలా సులభమైన పనులనే ఎంచుకోవటానికి ప్రధాన కారణం.. 'మానసిక అలసట'.

### తక్కువ లాభం.. ఎక్కువ లాభం!

కష్టమైన పని, తేలికైన పని జట్లలోని వారిని.. వాళ్ల పని అనంతరం, ఎంపిక చేసుకోటానికి మళ్లీ రెండు రకాల పనులు ఇచ్చారు.

1. తక్కువ డబ్బు వచ్చే సులభమైన పని.
2. ఎక్కువ డబ్బు వచ్చే కష్టమైన పని.

మానసికంగా అలసిపోయిన వారు.. తక్కువ డబ్బు వచ్చే సులభమైన పనిని ఎంచుకున్నారు. మానసికంగా అలసిపోని వారు.. ఎక్కువ డబ్బు వచ్చే కష్టమైన పనిని ఎంపిక చేసుకున్నారు.

### ఎవరికి తేలికైనవి వారు

ప్రతి ఒక్కరికీ పని చేయడానికి వేర్వేరు సామర్థ్యాలు ఉంటాయి. ఒకరికి సులభంగా ఉండేది, మరొకరికి కష్టంగా అనిపించవచ్చు. అయినప్పటికీ ఎవరికి వారు 'మానసిక అలసట' తర్వాత తమకు సులభంగా ఉండే పనులను మాత్రమే ఎంచుకుంటారని ఈ అధ్యయనంలో ప్రధాన పరిశోధకుడు, జాన్స్ హాప్కిన్స్ స్కూల్ ఆఫ్ మెడిసిన్ కు చెందిన విక్రమ్ చిబ్ అంటున్నారు. మానసిక అలసట మన దైనందిన నిర్ణయాలను ఎలా ప్రభావితం చేస్తుందో అన్వేషించడానికి ఈ అధ్యయనం ఒక నమూనాను రూపొందించింది.



### తేలికైన, కష్టమైన పనులు

అధ్యయనం కోసం పరిశోధకులు ఆరోగ్యవంతులైన కొందరిని ఎంపిక చేసి, వారిని నిరంతర జ్ఞాపకశక్తి అవసరమైన పనిలో నియమించారు. ఒక స్క్రీన్‌పైన ఒకటి తర్వాత ఒకటిగా మెరుస్తున్న వేర్వేరు అక్షరాలపై దృష్టి పెట్టమని కోరారు. ఆ పనిని పరిశోధకులు 'తేలికైన పని', 'కష్టమైన పని' అని విభజించారు. తేలికైన పనిలో భాగంగా స్క్రీన్‌పైన మారుతున్న అక్షరాలలో అప్పటికి కనిపిస్తున్న అక్షరం, ఆ ముందు వచ్చి వెళ్లిన అక్షరంతో సరిపోలి ఉందో లేదో గుర్తుంచుకోవాలి. ఇక కష్టమైన పనిలో.. అప్పటికి వారు చూస్తున్న అక్షరం, ఆ ముందు చూసిన రెండు నుండి ఆరు అక్షరాల మధ్య స్క్రీన్‌పైకి వచ్చి వెళ్లిన అక్షరాలుతో సరిపోలి ఉందో లేదో గుర్తుంచుకోవాలి. ఈ ప్రయోగంలో - కష్టమైన రెండో పనిని వరుసగా చేసినవారు తాము మానసికంగా చాలా అలసిపోయినట్లు తెలిపారు. తేలికైన పని చేసినవారిలో అలసట కనిపించలేదు.

### ఫంక్షనల్ ఎమ్మార్ఐ పట్టేసింది

అధ్యయనంలో పాల్గొన్నవారు తమ పనులను ఎంపిక చేసుకుంటుండగా, పరిశోధుకులు ఫంక్షనల్ మాగ్నెటిక్ రెజొనెన్స్ ఇమేజింగ్ (ఎఫ్-ఎంఆర్ఐ)ను ఉపయోగించి వారి మెదడులోని రసాయన చర్యల్ని నమోదు చేశారు. శరీరంలోకి పరికరాలను చొప్పించే అవసరం లేని ఈ 'నాన్-ఇన్వేసివ్ టెక్నిక్'తో.. వాళ్లు ఒక పని చేస్తున్న సమయంలో మెదడులో చురుగ్గా ఉన్న ప్రాంతాలను గుర్తించారు. మానసికంగా అలసిపోయిన వారిలో - నుదుటి వెనుక ఉండే 'డోర్సోలేటరల్ ప్రీఫ్రంటల్ కార్టెక్స్' ఏరియా క్రియాశీలం అవటాన్ని పరిశోధకులు కనుగొన్నారు. అలాగే, మానసిక అలసట తర్వాత పనులను, ఎంపికలను నిర్ణయించుకున్నప్పుడు మెదడులోని 'రైట్ యాంటీరియర్ ఇన్సులా' (ఇన్సులా) అనే ప్రదేశం క్రియాత్మకం అయి కనిపించింది. ఈ ప్రదేశం, ఒక పనిని 'అది ప్రతిఫలానికి తగిన పనేనా?' అనే దాన్ని నిర్ణయిస్తుంది.

### పనితీరు సామర్థ్యం తగ్గలేదు..

ఈ అధ్యయనంలో పాల్గొన్నువారు ఒకదాని తర్వాత ఒకటి కష్టతరమైన పనులను చేస్తున్నుప్పుడు తాము అలసిపోయినట్లు చెప్పినప్పటికీ వారి పనితీరు సామర్థ్యం కొంచెమైనా తగ్గలేదు. అంటే.. మానసిక అలుసట అనేది పని అనంతరం విశ్రాంతినిచ్చే పనులను ఎంపిక చేసుకుంటున్నదే కానీ, అలసట కలిగిస్తున్న పనిని ఒళ్లు దాచుకోకుండా చేయటానికి మాత్రం అడ్డపడటం లేదన్నమాట.

### విరామాలతోనే నివారణ

మన దైనందిన నిర్ణయాలను ప్రభావితం చేసే ఈ మానసిక అలసటనునివారించేందుకు ఒకే ఒక్క మార్గం.. కూర్చొని చేసే సుదీర్ఘమైన పనుల్లో తరచూ విరామాలు తీసుకుంటూ ఉండటమే అంటున్నారు డాక్టర్ చిబ్. అనేక నాడీ సంబంధిత, మానసిక పరిస్థితులలో మానసిక అలసట అనేది ఒక సాధారణ లక్షణం అని పరిశోధకులు చెబుతున్నారు. స్ట్రోక్ వచ్చినవారిలో, మల్టిపుల్ స్క్లెరోసిస్, క్రానిక్ ఫెటీగ్ సిండ్రోమ్, ఒత్తిడి, ఆందోళన, స్కిజోఫ్రెనియాతో బాధపడుతున్న వారిలో ఎక్కువ మానసిక అలసట ఉన్నట్లు కూడా తాజా అధ్యయనం కనుగొంది. 'ప్రయత్నించటం', 'నిర్ణయం తీసుకోవటం' అనే వాటిని మెదడు ఏ విధంగా ప్రభావితం చేస్తోందో అర్థం చేసుకోవటానికి ఈ అధ్యయనం ఉపయోగపడుతుందని అధ్యయనవేత్తలు భావిస్తున్నారు.

# ఎన్నాళ్లీ జనహననం?



అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌ను నోబెల్ శాంతి బహుమతికి సిఫార్సు చేసి ప్రపంచాన్ని నివ్వెరపరిచిన ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ గాజాలో కొనసాగిస్తున్న మారణకాండను ఆపదల్చుకోలేదని తాజా అమానుష ఉదంతం రుజువు చేస్తోంది. నిరాయుధ పౌరులనూ, మరీ ముఖ్యంగా స్త్రీలనూ, పిల్లలనూ హతమార్చటం ఇజ్రాయెల్ సైన్యానికి గత ఇరవైయ్యొక్క నెలలుగా రివాజుగా మారినా... ఆదివారం జరిగిన ఘోరం అత్యంత హేయమైనది. ఐక్యరాజ్యసమితి సంస్థ వరల్డ్ ఫుడ్ ప్రోగ్రాం (డబ్ల్యూఎఫ్‌పీ) ఆధ్వర్యాన ఆహార పంపిణీ మొదలుపెట్టబోతుండగా పౌరు లను చుట్టుముట్టి శతఘ్నులతో, స్నైపర్లతో విరుచుకుపడి 90 మందికిపైగా పౌరుల్ని ఇజ్రాయెల్ సైన్యాలు పొట్టనబెట్టుకున్నాయి. 2023 అక్టోబర్ 7న తమ భూభాగంలోకి అడుగుపెట్టి 1,200 మంది పౌరులను కాల్చిచంపి, మరో 251 మందిని అపహరించిన మిలిటెంట్ సంస్థ హమాస్‌ను తుదముట్టించటానికి దాడులంటూ మొదట్లో చెప్పిన ఇజ్రాయెల్ ఆనాటినుంచి మారణకాండ కొనసాగిస్తూనే ఉంది. అధికారిక లెక్క ప్రకారం ఇప్పటికి 60,000 మంది పౌరులు మరణించారంటున్నా... అంతర్జాతీయ మేగజిన్ లాన్సెట్ నిరుడు జూన్‌లో ప్రకటించిన నివేదిక అది దాదాపు రెండు లక్షలంటోంది. మధ్యధరా సముద్ర తీరానవున్న గాజా స్ట్రిప్ అనే చిన్న ప్రాంతాన్ని వదిలి రావటానికి ససేమిరా అంటున్న స్థానికులను హతమార్చయినా ఖాళీ చేయాలని ఇజ్రాయెల్ ప్రయ త్నిస్తోంది. ఆ ప్రాంతాన్ని సైతం తమ దేశంలో విలీనం చేసుకోవాలన్నది దాని ఆంతర్యం. గతంలో పాలస్తీనాపై విరుచుకుపడినప్పుడల్లా ఐక్యరాజ్యసమితి చార్టర్‌లోని 51వ అధికర ణాన్ని ఇజ్రాయెల్ ప్రస్తావించేది. సాయుధ ముఠాలు దాడులకు దిగితే ఆత్మరక్షణ చేసుకునే హక్కు దేశాలకుంటుందని ఆ అధికరణ చెబుతోంది. కానీ పాలస్తీనాలో తనదికాని భూభాగాన్ని ఆక్రమించుకుని, దాన్ని విస్తరించాలనుకున్నప్పుడల్లా ఇజ్రాయెల్ ఈ అధికరణను సాకుగా చూపుతోంది. హమాస్ సంస్థ దాడుల్ని ఎవరూ సమర్థించరు. ప్రజల కోసం పోరాటం చేస్తున్నామని చెబుతూ వారికే నష్టం కలిగించే ఆ సంస్థ చర్యల్ని మొదటినుంచీ అందరూ వ్యతిరేకి స్తున్నారు. కానీ గత 21 నెలలుగా ఇజ్రాయెల్ సాగిస్తున్న మారణకాండ మాటేమిటి? కేవలం 365 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంగల చిన్న ప్రాంతంపై యుద్ధ విమానాలతో, బాంబులతో, క్షిపణులతో దాడులు సాగించటం ఏ అంతర్జాతీయ న్యాయ సూత్రాల ప్రకారం సబబవుతుంది? ఇజ్రాయెల్ మిత్ర దేశమన్న సాకుతో పెద్ద పెద్ద దేశాలే అది సాగిస్తున్న మారణకాండను విస్మ రిస్తున్న తరుణంలో ఇటీవల 12 చిన్న దేశాలు కొలంబియాలోని బగోటాలో అత్యవసర శిఖరాగ్ర సదస్సు నిర్వహించి కార్యాచరణకు దిగబోతున్నట్టు ప్రకటించటం ఉన్నంతలో వూరటనిచ్చే అంశం. బొలీవియా, కొలంబియా, క్యూబా, ఇండొనేసియా, ఇరాక్, లిబియా, మలేసియా, నమీ బియా, నికరాగువా, ఒమన్, సెయింట్ విన్సెంట్, దక్షిణాఫ్రికాలు వీటిలో వున్నాయి. ఈ సమావేశానికి హాజరైనా, అది విడుదల చేసిన సంయుక్త ప్రకటనపై సంతకం చేయాలా వద్దా అన్న మీమాంసలో పడిన మరో 20 దేశాలు వచ్చే సెప్టెంబర్‌కల్లా ఏ సంగతీ తేల్చాలని సదస్సు గడువు విధించింది. ఇజ్రాయెల్‌పై దక్షిణాఫ్రికా ఇప్పటికే అంతర్జాతీయ నేర న్యాయస్థానంలో ఫిర్యాదు చేసింది. తనదికాని ఒక ప్రాంతంపై దండెత్తి, అక్కడి పౌరులు ఎటువైపు కదలాలో హుకుం జారీ చేసే ఇజ్రాయెల్ ఆగడం నాగరిక ప్రపంచ ఉనికికే పెను సవాలు. ఇజ్రాయెల్ ఇష్టారాజ్యంగా మానవ హననానికి పాల్పడుతుంటే చూస్తూ కూర్చున్న దేశాలకు కూడా రేపన్నరోజు ఇదే గతి పట్టదన్న గ్యారెంటీ ఏం లేదు. అందుకే అంతర్జాతీయ చట్టాలకూ, ఐక్యరాజ్యసమితి చార్టర్లకూ, మానవ హక్కులకూ ఇజ్రాయెల్ పెనుముప్పుగా మారిందని 12 దేశాల సదస్సు వ్యాఖ్యానించింది. అయితే ఇజ్రాయెల్ ఏం చేసినా సమర్థించటం అలవాటైన అమెరికాను కాదని ఎన్ని దేశాలు ఈ సదస్సుతో గొంతు కలుపుతాయన్నది ప్రశ్నార్థకం. ఇప్పటికే 'ఇంకా' సంతకం చేయని దేశాలకు దూతల్ని పంపి 'దారికి తేవాలని' అమెరికా నిర్ణయించుకుంది. ఈ సదస్సుపై ట్రంప్ కారాలూ మిరియాలూ నూరుతున్నారు. రెండో ప్రపంచ యుద్ధానంతరం ఉనికిలోకొచ్చిన అంతర్జాతీయ సంస్థలు మొదటినుంచీ ద్వంద్వ ప్రమాణాలతో వ్యవహరిస్తున్నాయి. అందరికీ ఒకే న్యాయం భావన వదిలి సంపన్న దేశాలతో ఒక విధంగా, బడుగు దేశాలతో మరో రకంగా ప్రవర్తిస్తున్నాయి. అందువల్లే ఐక్యరాజ్యసమితి, భద్రతామండలి తదితర వేదికలపై ఇప్పుడెవరికీ పెద్దగా భ్రమలు లేవు. ఉన్నంతలో కొలంబియా సదస్సు ఒక ఆశాకిరణం. ఆహార పంపిణీ కేంద్రాలు ఐక్యరాజ్యసమితి సంస్థల కనుసన్నల్లోనే వుంటున్నా అవి పాలస్తీనా ప్రజల పాలిట ఉచ్చుగా మారుతున్నాయి. ఆసుపత్రులు, శరణార్థ శిబిరాలు మాత్రమే కాదు.. చివరకు ఆహార పంపిణీ కేంద్రాలు సైతం ఇజ్రాయెల్ సైనికుల దాడులకు లక్ష్యమవుతున్నాయి. ఆకలితో నకనకలాడుతూ తిండికోసం జనం ఒకచోట గుమిగూడినప్పుడు కాల్చి చంపితే గాజాను ఖాళీ చేయించాలన్న తమ పథపారుతుందని ఇజ్రాయెల్ భావిస్తున్నట్టుంది. ఒకనాడు నాజీ జర్మకం నీ లక్షలాదిమంది యూదుల్ని చిత్రహింసల శిబిరాలకు చేర్చి అమానుషంగా అంతమొందించింది. ఆ తరహాలోనే పాలస్తీనాలో రఫా వంటి చోట్ల శిబిరాల నిర్మాణం మొదలైంది. మరో జనహననాన్ని నాగరిక ప్రపంచం సహిస్తుందా? ప్రపంచ ప్రజానీకం మేల్కొని తమ తమ దేశాల్లోని ప్రభుత్వాలపై ఒత్తిడి తెస్తే తప్ప ఇజ్రాయెల్ దురాగతాలు ఆగవు.

# గురుకులాల్లో ఏం జరుగుతోంది?



రాష్ట్రంలో గురుకులాలు మృత్యు కుహరాలుగా మారాయా?, ఫుడ్‌పాయిజన్‌కు కేంద్రాలుగా తయారయ్యాయా?అంటే అవుననే సమాధానమే వస్తోంది. ప్రతిరోజూ ఏదో ఓచోట విద్యార్థులు బలవన్మరణాలకు పాల్పడటం ఆందోళన కలిగిస్తోంది. రాష్ట్రంలో వివిధ కారణాలతో ఈనెల పద్నాలుగున ఒక్కరోజే ఏడుగురు విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడటం పరిస్థితికి అద్దం పడుతోంది. ఈ వారం రోజుల్లోనే రెండు వందలకు పైగా విద్యార్థులు కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురవ్వడం తల్లిదండ్రులకూ గుబులు పుట్టిస్తోంది. అసలు గురుకులాల్లో ఏం జరుగుతోంది? విద్యార్థులు ఎందుకు ఆత్మహత్యలు చేసు కుంటున్నారు? ఫుడ్ పాయిజన్‌కు గల కారణాలేంటి? అధికార యంత్రాంగం ఏం చేస్తోంది? ఇలాంటి ప్రశ్నలకు ఎవరు సమాధానం చెప్పాలి? ఏదైనా ఘటన జరిగినప్పుడు మాత్రమే విచారణకు ఆదేశించడం, తూతూమంత్రంగా చర్యలు తీసుకోవడం, తర్వాత మళ్లీ 'షరా మామూలే'! సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన తల్లిదండ్రులు తమ పిల్లలకు నాణ్యమైన చదువు, మంచి భోజనం దొరుకుతుందని విద్యాలయాల్లో చేర్పించారు. కానీ వాస్తవ పరిస్థితిని పరిశీలిస్తే అందుకు భిన్నం.గురుకులాల్లో అననుకూల వాతావరణం విద్యార్థులకు మానసిక ప్రభావం చూపుతున్నట్టు తెలుస్తోంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఓ విద్యార్థిని గురుకులంలో ఉండలేక అదే భవనంపై నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ఇలాంటి కారణాలతోనే సూర్యాపేట, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఇద్దరు మృత్యుఒడికి చేరారు. పసి మనసుకి అంతగా ఎదురవుతున్న సమస్యలేంటి? అన్న కోణంలో ప్రభుత్వం ఆరా తీయడం లేదు. ప్రధానంగా విద్యార్థులకు దూర ప్రాంతాల్లో అడ్మిషన్లు రావడం, వారు ఒక్కసారిగా తల్లిదండ్రులను వీడటం, అధిక ఆందోళన, మానసిక ఒత్తిడి, చదువుల్లో రాణించలేమోననే భయం, విద్యార్థుల్ని ఆత్మహత్యలకు ప్రేరేపిస్తున్నట్టు సైకాలజిస్టుల విశ్లేషణ. వారు ఎదుర్కొంటున్న ఇబ్బందుల్ని ఉపాధ్యాయులకు చెప్పుకోలేక, తల్లిదండ్రులకు చెబితే ఏమంటారోననే ఆవేదనతో ఈ నిర్ణయానికి వస్తున్నట్టు అభిప్రాయం. రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీకి చెందిన వెయ్యికి పైగా గురుకులాల్లో మూడు లక్షల ఎనభైవేల పైచిలుకు విద్యా ర్థులు ఉంటున్నారు. వీటిని నిత్యం పర్యవేక్షించాల్సిన అధికారులు సరిగా పట్టించుకోవడం లేదనే విమర్శలొస్తున్నాయి. గురుకులాలకు పంపిణీ చేసే బియ్యం, నిత్యావసర సరుకులు, కూరగాయాలు చాలా నాసిరకంగా ఉంటు న్నాయి. ఉడకని అన్నం, నీళ్లచారు, బల్లి, జెర్రీ, బొద్దింకలు పడ్డ కూరలు, కుళ్లిన కోడిగుడ్లు తినడం వల్ల వాంతులు, విరేచనాలతో విద్యార్థులు అస్పత్రుల పాలవుతున్నారు. మొన్న సంగారెడ్డి జిల్లా మొర్గి ఆదర్శ పాఠశాలలో కుళ్లిన చికెన్ తినడంతో పదకొండుమంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. మంచిర్యాల జిల్లా సాయికుంటలోని ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌తో ముగ్గురు ఆస్పత్రిలో చేరగా వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్టు వార్తలు. విద్యార్థులు గురుకులంలో ఉండేందుకు ఆసక్తి చూపకపోవడానికి ఇది కూడా ఓ కారణం. ఈ రెండేండ్ల కాలంగా చూస్తే పాముకాట్లు, ఫుడ్ పాయిజనింగ్, బలవన్మరణాలతో సుమారు తొంభై మూడు మంది చనిపోవడం కుటుంబాలకు తీరని శోకం. గురుకులాలు, ఇంటర్ కళాశాలలు, విద్యాలయాల్లో ఇలాంటి సమస్యల్ని చక్కదిద్దేందుకు గత సర్కార్ ఓ కమిటీని నియమించింది. అందులో టీచర్, డాక్టర్, లాయర్, సైకలాజిస్టుతో పాటు పేరెంట్ ఉంటారు. అవసరాన్ని బట్టి, నెలకోసారి గురుకులాల్ని పర్యవేక్షించి విద్యార్థులకు సలహాలు, సూచనలివ్వాలి. ఆత్మహత్య లాంటి ఘటనలు జరిగితే అక్కడ సమావేశమై పిల్లల్లో మనోధైర్యం నింపాలి. కానీ ఈ కమిటీ నామమాత్రంగా పనిచేసిందని విద్యావేత్తలు, మేధావుల విమర్శ. ప్రస్తుతం కొత్తగా జిల్లాస్థాయిలో కలెక్టర్, ఎస్పీ, మండల స్థాయిలో తహశీల్దార్, ఎస్ఐ గురుకులాల్ని పర్యవేక్షించాలని, ఆహారాన్ని, కిచెన్ శుభ్రతను పరిశీలించాలని ప్రభుత్వం సూచించింది. కానీ, అది క్షేత్రస్థాయిలో అమలు కాకపోవడంతో సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగానే ఉంది. గురుకులాల నిర్వహణ పట్ల గతేడాది హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రంగానే మందలించింది. 'అధికారులు నిద్ర పోతున్నారా?' అని ప్రశ్నించింది. 'వారంలో మూడుసార్లు భోజనం వికటిస్తే అధికారులేం చేస్తున్నారు. పిల్లలు చనిపోతే తప్ప స్పందించరా?, హైకోర్టు ఆదేశాలిస్తేనే అధికారులు పనిచేస్తారా? మీకూ పిల్లలున్నారు కదా..మానవతా దృక్పథంతో వ్యవహరించాలి' అని వ్యాఖ్యానించింది. అయినప్పటికీ పాలకుల్లో కించిత్ మార్పు కూడా రాకపోవడం శోచనీయం.ఇప్పటికైనా గురుకులాల్లో ఆత్మహత్యలపై సమగ్ర అధ్యయనం చేయాలి. వాటి నివారణకు కమిటీని పునరుద్ధరించాలి. ఫుడ్ పాయిజన్ జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఇది సర్కార్ బాధ్యత, అంతకుమించి విద్యార్థులకు కల్పించాల్సిన భద్రత.